# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 186 | పేజీలు : 08 | బుధవారం | 15-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## వాణిజ్య నౌకలపై దాడులు ఆగిపోవాలి

### హార్మూజ్‌లో దాడులపై భారత్ సీరియస్

- పశ్చిమాసియాలో మళ్లీ ముదురుతున్న యుద్ధం
- హార్మూజ్‌లో ప్రయాణిస్తున్న యూఏఈకి చెందిన రెండు నౌకలపై ఇరాన్ దాడి
- ఈ ఘటనలో ఒక భారతీయ నావికుడు మరణం
- ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేసిన భారత్



2

**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

హార్మూజ్ జలసంధి వంటి అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో వాణిజ్య నౌకల రాకపోకలకు ఆటంకం కలిగించడాన్ని, అందులోని సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ జరిపిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న రెండు నౌకలపై జరిగిన లక్షిత దాడులపై తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. దిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి చెందిన డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ (డీసీఎం) మహమ్మద్ జావాద్ హెుస్సేనీను భారత విదేశాంగ శాఖ పిలిపించిన వెంటనే ఈ అధికారిక ప్రకటన వెలువడింది. కాగా, ఒమన్ తీరంలో ప్రయాణిస్తున్న యూఏఈకి చెందిన


రాష్ట్రాభివృద్ధిలో విమానాశ్రయాలది

## కీలక పాత్ర



- జూన్ 02, 2028 నాటికి వరంగల్,ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులను ప్రారంభిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి
- కొన్ని సమస్యలకు చర్చలే పరిష్కారం, అందుకే ఢిల్లీ వచ్చా
- ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఖట్టర్ సమయమిస్తే కలుస్తానన్న ముఖ్యమంత్రి

2



**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా తీసుకోకుంటే అవి వేగంగా జరగవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రామ్మోహన్ నాయుడుతో చర్చల అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో ఎయిర్?పోర్టులది కీలక పాత్ర అని చెప్పారు. 2028 జూన్ 2 నాటికి వరంగల్,ఆదిలాబాద్ విమానాశ్రయాలు పూర్తి చేయాలనేదే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విమానాశ్రయాల ఏర్పాటు విషయంలో నాలుగు ప్రధాన అంశాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నామన్న సీఎం భూసేకరణ, అనుమతి, నిర్మాణం, ప్రారంభం దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు.

## కుట్రలను ప్రజలకు తెలియజేస్తాం

- ఊరూరా తిరిగి బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు తెలియజేస్తాం: పొన్నం ప్రభాకర్
- కాళేశ్వరం కుంగిపోవడానికి బీఆర్ఎస్ కారణమన్న పొన్నం ప్రభాకర్
- మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శ
- ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరఫున సూచనలు చేస్తున్నామని వెల్లడి

2



## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే

- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆరుగురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారు: జగన్
- మత్స్యకార మృతుల కుటుంబాలను పరామర్శించిన జగన్
- మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ
- ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదని ఆగ్రహం

2



ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా

## వ్యవహరిస్తున్నారు

- మీనాక్షి నటరాజన్‌కు కడియం శ్రీహరిపై కొండా సురేఖ ఫిర్యాదు
- కొండా సురేఖ, కడియం శ్రీహరి మధ్య వివాదం
- శ్రీహరి తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారన్న సురేఖ
- సంయమనం పాటించాలన్న మీనాక్షి నటరాజన్

2



## ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్లకు శ్రీకారం


**హైదరాబాద్ పల్స్,హైదరాబాద్**

హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఎల్ఐజీ ఫ్లాట్ల పథకానికి ఈ నెల 20న శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇళ్లు నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇళ్ల పథకంపై హౌసింగ్ బోర్డు అధికారులతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు.

**మూడు రోజుల్లో ప్రకటిస్తాం**

ఈ నెల 20న పథకం పేరు, లోగో, అర్హతలు, దరఖాస్తులు, అమలు విధానం,


2



## "కోర్టునే తప్పుదోవ పట్టిస్తారా?

### ఇది అహంకారం కాకపోతే మరేంటి?

- ఇన్‌ఫ్లూయెన్సర్లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- 'దివ్యాంగులపై జోకులు, కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనలు
- ఇది అహంకారం కాకపోతే ఇంకేంటి?
- సోషల్ మీడియా ఇన్?ఫ్లూయెన్సర్స్ పై సుప్రీంకోర్టు ఫైర్



2

**హైదరాబాద్ పల్స్,డెస్క్**

దివ్యాంగులపై జోకులు వేసి, కోర్టు ఉత్తర్వులను సైతం ఉల్లంఘించిన హాస్య నటుడు సమయ్ రైనా, యూట్యూబర్లు రణవీర్ అల్హాబాదియా, ఆశీష్ చంచలానీలపై సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరంతా తమకు తాముగా 'యూత్ ఐకాన్లు'గా ప్రకటించుకున్నారని వ్యాఖ్యానించింది. సమయ్ రైనా, రణ్‌వీర్ అల్హాబాదియాతోపాటు మరికొందరు కమెడియన్లు

అసలు సమస్యే రాకుండా చూసేవాడు

## అద్భుతమైన అధికారి

- అసలు సమస్యే రాకుండా చూసేవాడు అద్భుతమైన అధికారి: సీఎం చంద్రబాబు
- మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమావేశం
- సమస్య రాకముందే పసిగట్టాలి.. అదే సమర్థత అన్న చంద్రబాబు
- అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లాలి.. నాలుగు గోడలకే పరిమితం కావొద్దని సూచన
- ఇకపై నెలవారీ ఆర్థిక నివేదికల ఆధారంగా సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ


**హైదరాబాద్ పల్స్,అమరావతి**

"సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించేవాడు మంచి అధికారి అయితే, అసలు సమస్యే తలెత్తకుండా ముందుచూపుతో పనిచేసేవాడు అద్భుతమైన అధికారి. ఆ కోణంలో అధికారులు పనిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియాలంటే అధికారులు నాలుగు గోడలు దాటి ప్రజల్లోకి వెళ్లాల్సిందేనని, వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లగలమని హితవు పలికారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం మాట్లాడారు.

**డేటా ఆధారిత పాలన.. నెలవారీ నివేదికలతో సమీక్ష**

డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ ఫలితాలు సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికోసం దేశంలోనే

2



హైదరాబాద్ పల్స్
epaper.hyderabadpulsenews.in
GENERAL NEWS
బుధవారం
15-07-2025


# కుట్రలను ప్రజలకు తెలియజేస్తాం

మొదటి పేజీ రువాయి

కాళేశ్వరం ప్రాజెక్టు సంక్షోభం, రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. నిన్న బీఆర్ఎస్ శ్రేణులు రక్తం ప్యాకెట్లతో సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని, దీనికి బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. ప్రతి గ్రామానికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.ఎన్డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజనీర్ల సలహాలను పాటిస్తామని తెలిపారు. ఎన్డీఎస్ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరపున సూచనలు చేస్తున్నామని తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గత సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని, బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సలహాలు ఇవ్వాలని కోరారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే

మొదటి పేజీ రువాయి

మత్స్యకారులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ నెల 4న జరిగిన పడవ ప్రమాదంలో ఆరుగురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. విశాఖపట్నం సమీపంలోని జబ్బర్ తోటలో బాధిత మత్స్యకార కుటుంబాలను, ప్రమాదం నుంచి బయటపడిన చిన్నాను జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. తీరానికి 10 మైళ్ల దూరంలోనే ఘటన జరిగినా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆరుగురు మత్స్యకారులు జలసమాధి అయ్యారని దుయ్యబట్టారు. ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదన్నారు. 5వ తేదీన చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడటంతో అతను బ్రతికి బయటపడ్డాడని తెలిపారు.ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారని, ఆ నివేదిక కూడా తప్పులతడకగా ఉందన్నారు. ప్రభుత్వానికి మానవత్వం లేదని, ఉంటే రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకునేవారు కాదన్నారు. ఇప్పటికైనా బాధితులకు రూ.కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, మత్స్యకార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన నెలలోపే బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్లకు శ్రీకారం

మొదటి పేజీ రువాయి

మార్గదర్శకాలను ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు. తొలి విడతలో క్యూర్ పరిధిలోని ప్రతీ నియోజకవర్గంలో 500 నుంచి వెయ్యి ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్థలాలు గుర్తించి హౌసింగ్ బోర్డు పొజిషన్‌లోకి తీసుకుందని పొంగులేటి తెలిపారు. ఫ్లాట్ల విస్తీర్ణం, డిజైన్, ఎక్కడ ఎన్ని నిర్మించాలనే విషయాలపై సీఎంతో చర్చించి మూడు రోజుల్లో ప్రకటిస్తామని మంత్రి ప్రకటించారు.

ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మిస్తాం

గ్రామీణ ప్రాంతాలల్లో ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు అదే సంకల్పంతో క్యూర్ పరిధిలో మరో చరిత్రాత్మక అడుగు వేస్తోందని పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, హైదరాబాద్ నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడం వల్ల తమ జీవనోపాధి కోల్పోతామనే ఆందోళనతో చాలా మంది అక్కడ నివసించలేకపోయారని తెలిపారు. తమ ప్రభుత్వం పేదల జీవన వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే నియోజకవర్గాన్ని మంత్రి యూనిట్‌గా కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మించి యాజమాన్య హక్కు కల్పించేలా ప్రణాళిక చేసినట్లు మంత్రి వివరించారు. సమావేశంలో హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి, ఎల్ఏవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు..

ఇందిరమ్మ ఇళ్ల కోసం 7 ప్రాంతాలు

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇప్పటివరకు 7 ప్రాంతాలను ఖరారు చేయగా మిగిలిన ప్రాంతాలకు సంబంధించి భూమిని గుర్తించే పనిలో యంత్రాంగం చురుకుగా నిమగ్నమై ఉంది.

ఎంపికైన స్థలాలు ఇవే : -

నాంపల్లిలోని కుల్సుంపురలో 4.3 ఎకరాల్లో ఎల్ఐజీ, ఎంఐజీకి కలిపి 620 ఇళ్లతో టవర్

మల్లేపల్లిలోని నిలోఫర్ ఆసుపత్రి పక్కనున్న పోలీసు క్వార్టర్స్‌లో 4.20 ఎకరాల్లో 680 ఫ్లాట్లు

కూకట్‌పల్లిలో ఐదెకరాల హౌసింగ్? బోర్డు స్థలం గుర్తింపు

రెడ్?హిల్స్‌లో రెండెకరాల్లో 270 ఫ్లాట్లు

బహదూర్‌పుర నియోజకవర్గంలోని ఫారూఖ్?నగర్?లో 4 ఎకరాల్లో 600 ఫ్లాట్లు

మలక్‌పేటలోని ఓల్డ్ క్వార్టర్స్ ఆర్అండ్‌బీ 9.11 ఎకరాల్లో 1400 ఫ్లాట్లు

మలక్‌పేటలోని ఓల్డ్ క్వార్టర్స్ అర్అండ్‌బీ కాలడేరా 4.7 ఎకరాల్లో 630 ఫ్లాట్లు

# వాణిజ్య నౌకలపై దాడులు ఆగిపోవాలి

మొదటి పేజీ రువాయి

రెండు చమురు ట్యాంకర్లపై ఇరాన్ క్షిపణులతో దాడి చేయగా, ఈ ఘటనలో ఒక భారతీయ నావికుడు మృతి చెందాడు. ఆరుగురు గాయపడ్డారు. అనంతరం భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. సముద్ర మార్గాల్లో దాడులు పునర్ ప్రారంభం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో ప్రశాంతత, భద్రత, స్థిరత్వాన్ని కాపాడేందుకు శత్రుత్వాలకు తక్షణమే ముగింపు పలకాలని పిలుపునిచ్చింది. అలాగే శాంతి కోసం చర్చలు, దౌత్యపరమైన సంప్రదింపులు జరపాలని కోరింది. అంతర్జాతీయ చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ప్రపంచ నౌకాయాన మార్గాల్లో అడ్డంకులు లేని రాకపోకలు, సముద్ర వాణిజ్యాన్ని త్వరగా పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమాసియాలోని వాణిజ్య నౌకలు, సైనికేతర కేంద్రాలపై దాడులు ఆగిపోవాలని పేర్కొంది.

## అసలు సమస్యే రాకుండా చూసేవాడు

# అద్భుతమైన అధికారి

మొదటి పేజీ రువాయి

మొదటిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల ద్వారా రాష్ట్ర ప్రగతిని సమీక్షించుకునే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. “ఇకపై ప్రతీ నెలా ఆర్థిక నివేదికలు విడుదల చేస్తాం. వాటి ఆధారంగా ప్రభుత్వ శాఖల పనితీరు, రెవెన్యూ రాబడులు, అధికారుల నైపుణ్యాలను అంచనా వేసుకుని ముందుకు వెళ్తాం. ప్రతీ నెలా కార్యదర్శులు, హెచ్‌వోడీలతో సమావేశమై పురోగతిని సమీక్షించుకుందాం,” అని తెలిపారు.

గత ఐదేళ్ల (2019-24) పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని, విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. “గత రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం సమిష్టిగా పనిచేసి, క్షేత్రస్థాయిలో కొంతవరకు మార్పు తేగలిగాం. గత పాలనలో పారిశ్రామికవేత్తలకు ఏపీపై నమ్మకం పోయింది. మేం వచ్చాక పరిస్థితి మార్చి, దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం” అని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ‘స్వర్ణాంధ్ర-2047’ విజన్‌ను రూపొందించామని, తలసరి ఆదాయం, జీఎస్డీపీ వృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వివరించారు.

**అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని శాఖల పనితీరు సరిగా లేకపోవడంతో, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో భూ వివాదాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ లో ‘జీరో పెండెన్సీ’ లక్ష్యంగా పెట్టుకోవాలని అన్ని శాఖలకు సూచించారు. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు వంటి ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరించామని, రీసర్వే ద్వారా ప్రతి నెలా 9వ తేదీన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు.

**ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై స్పష్టత**

రాష్ట్రంలోని జలవనరుల ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో దృష్టి సారించిందని సీఎం తెలిపారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. ఆగస్టు 14న పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేస్తామని, సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా

# వ్యవహరిస్తున్నారు

మొదటి పేజీ రువాయి

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య నెలకొన్న వివాదం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ వద్దకు చేరింది. మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ భేటీ అయి కడియం శ్రీహరిపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని, అనవసర వివాదాల్లోకి లాగుతున్నారని మీనాక్షి దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దరి మధ్య నెలకొన్న వివాదానికి సంబంధించిన అన్ని అంశాలను వివరించారు. సురేఖ వివరించిన అంశాలను ఓపికగా విన్న మీనాక్షి నటరాజన్ సంయమనం పాటించాలని సూచించారు. చిన్నచిన్న విషయాలను పెద్దగా పట్టించుకోవద్దని సలహా ఇచ్చారు. ఈ వివాదంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి కడియంపై సురేఖ ఫిర్యాదు చేశారు.



# రాష్ట్రాభివృద్ధిలో విమానాశ్రయాలది కీలక పాత్ర

మొదటి పేజీ రువాయి

కాకతీయుల వారసత్వం ఉట్టిపడేలా వరంగల్? ఎయిర్‌పోర్టు నిర్మిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న కేంద్రానికి, మంత్రి రామ్మోహన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**చర్చలే సమస్యలకు పరిష్కారాలు**

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలనేదే తన లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొన్ని సమస్యలకు చర్చలే పరిష్కారమని, వాటి కోసమే ఢిల్లీకి వచ్చినట్లు తెలిపారు. కేంద్రమంత్రులను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని, తన ఢిల్లీ పర్యటనపై వస్తున్న విమర్శలను పట్టించుకోబోనని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో తాము సఖ్యతనే కోరుకుంటున్నామన్నా ఆయన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మరోసారి ఢిల్లీ వస్తానని చెప్పారు. తెలంగాణ సమస్యలపై కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయనున్నట్లు పేర్కొన్నారు.

**అభివృద్ధికి ఎయిర్‌పోర్టులు కీలకం**

వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు అనుమతులు కోరామన్న సీఎం దేశ ఆర్థిక వ్యవస్థలో 5 శాతం జీడీపీని తెలంగాణ అందిస్తోందని తెలిపారు. అభివృద్ధికి విమానాశ్రయాలు అత్యంత కీలకమని, వాటిని మొదటి ప్రాధాన్యతగా తీసుకుని, పూర్తి చేయాలనేది తన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రానికి మేలు చేసే పనులు ఎవరూ పాడు చేయవద్దని కోరారు.

**మూడు వారాల్లో వరంగల్ ఎయిర్‌పోర్టు పనులు**

వరంగల్ విమానాశ్రయంలో త్వరలో పనులు ప్రారంభిస్తామని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మూడు వారాల్లో పనులు మొదలుపెట్టాలని ఆదేశాలిచ్చినట్లు స్పష్టం చేశారు. 2028 జూన్ 2 నాటికి పనులను పూర్తి చేయాలని సీఎం రేవంత్? రెడ్డి కోరారని అన్నారు. తెలంగాణలో మరిన్ని విమానాశ్రయాలు రావాల్సిన అవసరం ఉందన్న ఆయన ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ భూముల వ్యవహారం తేలిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

త్వరగా భూసేకరణ పూర్తి చేసి ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టును పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు తమ శాఖ నుంచి పూర్తి మద్దతిస్తామన్నారు. శంషాబాద్ ఎయిర్?పోర్టుకు రద్దీ బాగా పెరుగుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా మరో వంద విమానాశ్రయాలు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ భూసేకరణకు రేవంత్ రెడ్డి చొరవ చూపారని ఆ ప్రాంత ప్రజలకు అద్భుతమైన విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని అన్నారు. కాకతీయ సంస్కృతి ఉట్టిపడేలా వరంగల్ విమానాశ్రయం నిర్మిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలాగే మిగతా రాష్ట్రాలు కూడా స్పందించాలన్న కేంద్రమంత్రి భూసేకరణ సమస్యలు పూర్తి చేసుకుని తమ వద్దకు రావాలని కోరారు.

**కేంద్రమంత్రులతో సీఎం చర్చలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. ముందుగా కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర ప్రాంత పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపేలా కృషి చేయాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ ప్రాంతానికి వెంటనే అనుమతులు ఇవ్వాలని, పర్యావరణశాఖ అనుమతులు ఇచ్చేలా చూడాలని వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని పలు పెండింగ్ ప్రాజెక్టులు, నేషనల్ హైవేలకు సంబంధించి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.అనంతరం కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సమావేశమైన రేవంత్ రెడ్డి వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల ఏర్పాటుపై చర్చించారు. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కావాల్సిన అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిసి వినతులు అందించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం కాంగ్రెస్ పెద్దలను సీఎం కలిసే అవకాశం ఉంది. తాజా రాజకీయ పరిణామాలు, పరిపాలన వ్యవహారాలను వివరిస్తారని సమాచారం. తెలంగాణ కేబినెట్‌లో ఇంకో 2 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# “కోర్టునే తప్పుదోవ పట్టిస్తారా?

మొదటి పేజీ రువాయి

దివ్యాంగులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఎస్ఎంఏ క్యూర్ ఫౌండేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనితో గతంలో విచారణ చేసిన న్యాయస్థానం, దివ్యాంగులకు గౌరవ, మర్యాదలు ఇవ్వాలని, వారి విజయాల గురించి ఈ కమెడియన్స్ తమ షోలలో చెప్పాలని ఆదేశించింది. అంతేకాదు తమ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వచ్చిన నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది. తాజాగా చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్‌వి.మోహన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీనిపై మరోసారి విచారణ చేపట్టింది. సమయ్ రైనా తన షోకి వికలాంగులను ఆహ్వానించకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.”సమయ్ రైనా కోర్టును తప్పుదోవ పట్టించానడంలో మాకు ఎలాంటి సందేహం లేదు. ఈ కోర్టు ముందు ఇచ్చిన ఉత్తర్వులను అతడు పూర్తిగా బరితెగించి ఉల్లంఘించాడు. నిన్న కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేశామని పేర్కొన్నాడు. కానీ అతను ఎలాంటి అఫిడవిట్ దాఖలు చేయలేదు. ఇది తీవ్రమైన దుష్ప్రవర్తన. దేశం వెలుపల ఉండడం వల్ల తాము న్యాయవ్యవస్థ పరిధికి అతీతులమని వారు భావిస్తున్నారు. ఇది అహంకారం కాకపోతే మరేంటి ఒకవేళ ఇది అహంకారం కాకపోతే, మనం ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీని కూడా మార్చాలి ఉంటుంది” అని సీజేఐ సూర్యకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తరువాత సమయ్ రైనాకు రూ.10 లక్షల జరిమానా విధించారు. తరువాత అతని న్యాయవాది అభ్యర్థనతో దానిని రూ.3 లక్షలకు తగ్గించారు. మరోసారి తప్పు చేస్తే ఈ మొత్తాన్ని రూ.30 లక్షలకు పెంచుతామని హెచ్చరించారు. జరిమానాను 2 వారాల్లోగా సుప్రీంకోర్టుకు జమ చేయాలని సీజేఐ ఆదేశించారు.

ఇంతకీ ఏం జరిగింది?

“స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ) వ్యాధి చికిత్సకు అయ్యే అధిక ఖర్చుపై సమయ్ రైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అక్కడితో ఆగకుండా ఆ వైకల్యం ఉన్న ఒక వ్యక్తిని ఎగతాళి చేశాడు” అని క్యూర్ ఎస్ఎంఏ ఇండియా ఫౌండేషన్ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. ‘ఇండియాస్ గాట్ లేటెంట్’ హోస్ట్‌గా ఉన్న సమయ్ రైనాతోపాటు ఇతర సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు విపున్ గోయల్, బాల్‌రాజ్ పరమ్‌జీత్ సింగ్ ఘాయ్, సోనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్ దివ్యాంగులపై వేసిన అసభ్యకరమైన, అనుచితమైన జోకులు గురించి తెలిపింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సదరు సంస్థ తరపున హాజరైన సీనియర్ అడ్వకేట్ అపరాజితా సింగ్, సమయ్ రైనా తను నిర్వహించిన షోలకు దివ్యాంగులనుకానీ, తమను కానీ ఆహ్వానించలేదని చెప్పారు. దీనితో సుప్రీంకోర్టు సదరు ఇన్‌ఫ్లూయెన్సర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.వికలాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కఠిన చట్టం అవసరమని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే దివ్యాంగులను, అరుదైన జన్యుపరమైన రుగ్మతలతో బాధపడేవారిని అవమానంచేలా లేదా ఎగతాళి చేసేలా వ్యాఖ్యలు చేయడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని పేర్కొంది. ఇందుకోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అంతేకాదు భవిష్యత్తులో తమ ప్రవర్తన పట్ల జాగ్రత్తగ ఉండాలని ఇన్‌ఫ్లూయెన్సర్లను హెచ్చరిస్తూ, దివ్యాంగుల విజయగాథనలపై నెలకు రెండు కార్యక్రమాలు లేదా షోలు నిర్వహించాలని సమయ్ రైనాను, ఇతరులను ధర్మాసనం ఆదేశించింది. కానీ వారు అలా చేయకపోవడంతో తాజాగా సుప్రీంకోర్టు వారిపై ఆగ్రహం వ్యక్తం చూస్తూ, జరిమానా విధించింది.

# కంటోన్మెంట్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**రసూల్ పురాలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ శంకుస్థాపన**

**రసూల్ పురా, జూలై 14, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు పోటీ పడుతున్నాయని శంకుస్థాపన కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆనందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రసూల్ పుర లోని గన్ బజార్ పాఠశాలలో 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం శంఖుస్థాపన చేశారు. రసూల్ పుర లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్, మోడరన్ కిచెన్, సోలార్ పవర్ ప్లాంట్ మరియు ఆర్వో వాటర్ ప్లాంట్ కు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యతను ఇస్తుందని అందుకే విద్యకు అధిక బడ్జెట్ కేటాయిస్తుందని




అన్నారు. కంటోన్మెంట్ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం 2 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించిదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది కలగకుండా ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. పిల్లలకు పుస్తకాలతో పాటు నోట్ బుక్స్, యూనిఫాంతో పాటు 9 రకాల వస్తువులతో కిట్ ను అందచేస్తుందని, పిల్లలు ఆకలితో ఉండకుండా మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం పోషకాలతో కూడిన అల్పాహారం కూడా అందచేస్తుందని అన్నారు. పాఠశాలలను కూడా కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా సకల వసతులతో తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు టీచర్లకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సలహా ఇచ్చారు. తమ పాఠశాలకు నిధులు కేటాయించి వసుతులు కల్పిస్తున్న ఎమ్మెల్యేకు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు ధన్యవాదాలు తెలియచేశారు.

# హస్మాత్ పేట్లో నిజ జ్యేష్ఠ అమావాస్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం

**ఆర్య వైశ్య సంఘం,శ్రీ వాసవి చారిటబుల్ ట్రస్ట్, ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో**

**హస్మత్ పేట్, జూలై 14,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని సికింద్రాబాద్ సర్కిల్ 3 లోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ 262 డివిజన్లో గల హస్మాతపేట్ చౌరస్తా వద్ద బోయిన్పల్లి ఆర్యవైశ్య సంఘం అమావాస్య అన్నదాన కమిటీ, శ్రీ వాసవి చారిటబుల్ ట్రస్ట్, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిజ జ్యేష్ఠ అమావాస్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓల్డ్ బోయినపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పీసీసీ సెక్రటరీ దండుగుల యాదగిరి, ప్రాజెక్ట్ చైర్మన్ ఎలకంటి సత్యమూర్తి, వైస్ చైర్మన్ ఎలకంటి పూర్ణ చందర్ వాసవి అమ్మ వారి చిత్రపటానికి పూల మాల వేసి ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులకు శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో వాసవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పాల ఆశోక్ గుప్తా,వైస్ చైర్మన్ ఎలకంటి పూర్ణ చందర్, కోశాధికారి గందే రామకృష్ణ గుప్తా, సెక్రటరీ నాగిశెట్టి గుప్తా, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గందే గౌరీ శంకర్ గుప్తా,సెక్రటరీ తాటిపల్లి శ్యామ్ సుందర్ గుప్తా, ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు పబ్బ నాగ రాణి, సెక్రటరీ కపర్తి లేఖ్య, కోశాధికారి మాఖం వాణి,చిట్టిమెళ్ల నాగలక్ష్మి,ఆర్ స్వప్న, చిట్టెల్ల విజయ్ కుమార్, ఉప్పల ఓం ప్రకాష్, కొత్త శ్రీనివాస్, గందే వీరేశం, కటకం రమేష్, బెజగం శ్రీనివాస్, మారం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.




# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి, గడిచిన 14 రోజులలో 14 మందికి 2 నుంచి 6 రోజుల జైలు, జరిమానా విధింపు**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను విస్తృతంగా నిర్వహిస్తోంది. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జూన్ నెలలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇప్పటివరకు 14 మందికి న్యాయస్థానం 2 నుంచి 6 రోజుల వరకు జైలు శిక్ష, జరిమానా విధించిందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనం నడిపినట్లు గుర్తిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరుస్తామని స్పష్టం చేశారు. తిరిగి ఈ లాంటి చర్యలు పునరావృతం చేస్తే జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రజలందరూ తమ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని




మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని సూచించారు. డ్రైవర్ మద్యం సేవించి ఉంటే కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా వాహనం నడపకుండా అడ్డుకోవాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసులకు సహకరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# సింగరేణి నష్టాలకు కారణం కేసీఆర్ ప్రభుత్వం... బీజేపీతోనే పూర్వవైభవం సాధ్యం

**రామగుండం, జూలై 14,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
సింగరేణి భరోసా యాత్రలో భాగంగా రామగుండంలో జరిగిన సభలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ ఒకప్పుడు బొగ్గు గని కార్మికుల కోసం కొట్లాడిన నాయకుడు కిషన్ రెడ్డి,ఆయనే ఇప్పుడు కేంద్రమంత్రి అయ్యారు కాబట్టి సమస్యలన్నింటిని సానుకూలంగా పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు. సింగరేణి కార్మికుల జీవితాలతో అలుముకొని బ్రతికాను. సింగరేణి కార్మికులు సలజనుల సమ్మెలో పాల్గొన్నప్పుడు చాలా విమర్శలు వచ్చాయి. మీరు పాల్గొంటే కరెంటు ఎట్లా అని ప్రశ్నించినవారు ఉన్నారు. కానీ కార్మికులు తెగించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే పూర్వ వైభవం వస్తుంది అని సమరశీల పోరాటం చేశారు. పూర్వ వైభవం దేవుడెరుగు ఉన్న పరిస్థితి దిగజారిపోతుంది. సింగరేణి నిర్వీర్యంకుండా కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారు. తాడిచర్ల -2 గని కేటాయించి సింగరేణిని పునరుజ్జీవింప చేస్తున్నారు. సింగరేణి విషయంలో గతంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో సానుకూలంగా స్పందించాయి కానీ కెసిఆర్ అలా చేయకపోవడం వల్ల తీవ్ర నష్టం జరిగింది. సోయి లేకుండా ప్రవర్తించారు. సింగరేణి ఈ పరిస్థితి పూర్తి బాధ్యత గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిదే. రామగుండం ఎరువుల కర్మాగారం రాజకీయ పార్టీలకు నినాదం అయితే 6300 కోట్ల రూపాయలు ఇచ్చి తెలంగాణ రైతులకు అంకితం చేసిన చరిత్ర నరేంద్ర మోడీ గారిది, భారతీయ జనతా పార్టీది. నేషనల్ హైవేలు, రైల్వే లైన్లు, రైల్వేస్టేషన్ల, కొత్త రైళ్లకోసం డబ్బులు ఖర్చు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి ఉందని నమ్మిన నాయకుడు నరేంద్ర మోడీ తెలంగాణ అభివృద్ధి చెందాలని నరేంద్ర మోడీ తీవ్రంగా కాంక్షిస్తున్నారు. రిచ్ సంస్థగా ఉన్న సింగరేణి అప్పుల సంస్థగా మారింది. బ్యాంకులో రుణాలు తీసుకొస్తే తప్ప కార్మికుల జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజారిపోయింది. దీనిని మార్చడానికి భారతీయ



జనతా పార్టీ తన వంతు ప్రయత్నం చేస్తుంది. నరేంద్ర మోడీ మీద మీరు పెట్టుకున్న విశ్వాసాన్ని వొమ్ము చేయం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి జీ. కిషన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రామగుండము నియోజక వర్గ బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రామగుండము డివిజన్ సింగరేణి అధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురై ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద కుటుంబానికి అండగా విశ్వహిందూ పరిషత్

**20వేల రూపాయలు, నిత్యవసర వస్తువుల అందజేత**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, భద్రాద్రి కొత్తగూడెం :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బక్క చింతలపాడు గ్రామానికి చెందిన మడకం. ఇడమయ్యా వృత్తిరీత్యా గృహ నిర్మాణ పనులకై పాల్వంచ వెళ్లగా ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ గురై తన రెండు కాళ్లు పూర్తిగా కాలిపోయి చేతులు చచ్చుబడిపోయి గత కొంతకాలంగా మంచానికే పరిమితమై ఆర్థిక ఇబ్బందులు నడుమ కొట్టుమిట్టాడుతున్న నిరుపేద కుటుంబానికి అండగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు 20వేల రూపాయల నిత్యవసర వస్తువులు, దుస్తులు అందజేశారు. నిత్యవసర వస్తువులు అందజేసిన దాతలు శివరాజ్ కిషోర్, బొబ్బిలిపాటి. కిరణ్, ఇర్సవడ్ల. రాము, మీసాల. శ్రీనివాస్, పద్మజ, శ్రీకర్, నవీన్, వెంకట్రావు, గాదంశెట్టి. దీప్, తోటపల్లి. వంశి, ఆశపు. సాయి, పెద్దడ. సాయి, అలవాల. మురళి, చింతలపూడి అశోక్ ఆర్థిక సాయం అందజేసిన దాతలందరిని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## పాడి రైతు కుటుంబానికి నార్మల్ మదర్ డెయిరి ఆర్థిక సాయం...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం మల్లగూడెం గ్రామంలో పాడి రైతు గొడుగు యాదగిరి అనారోగ్యంతో మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న మదర్ డెయిరి రాజపేట పాల కేంద్రం మేనేజర్ మాధవరం శేఖర్, గ్రామ సర్పంచ్ జెన్నేపల్లి బాలరాజు రెడ్డి, పాల సొసైటీ చైర్మన్ గొడుగు కనకయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబానికి నార్మల్ మదర్ డెయిరి నుండి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన కవిత రాజు, సొసైటీ పాలక వర్గ సభ్యులు, పాడి రైతులు, మాలి మాధవ రెడ్డి, రంగ పాండు, గొడుగు రాజు బోయిని కనకయ్య, కనకయ్య పాల కేంద్రం సూపర్ వైజర్ రాములు, వేతన కార్యదర్శి నీల కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిరుపేద యువకునికి ఆర్థిక సహాయం అందజేసిన గొప్ప లింగా రెడ్డి...



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ గువ్వ రమేశ్ కుమారుడు గువ్వ శ్రీధర్ (సిద్ధులు) ఇటీవల పాముకాటుకు గురై లక్ష్మక్కపల్లి ఆర్.వి.ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించి అతని కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను అందజేసిన విజయ ఫార్మ అధినేత, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్ప లింగా రెడ్డి మంగళవారం రోజు ఆసుపత్రిలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరుప్పల మల్లేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు వార్డు సభ్యులు ధ్యాన బోయిన నవీన్ ముదిరాజ్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గొప్ప కొండల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తొలిచుక్క బలరాం, తదితరులు ఉన్నారు

# జల్ సంచయ్ జన భాగీదారి కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**నీటిని ఆదా చేద్దాం - భావితరాలకు భద్రత కల్పిద్దాం...**

**ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటి సంరక్షణలో భాగస్వామి కావాలి...**

**చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పిలుపు...**






**హైదరాబాద్** పల్స్ న్యూస్, జూలై 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ అధ్యక్షతన పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో సేవ్ ద వాటర్ అను నినాదంతో ఇంకుడు గుంతల పై మంగళవారం రోజు సమావేశం ఏర్పాటు చేసి నీటి వనరుల సంరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జల్ సంచయ్ జన భాగీదారి 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు యువత అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటి వృథాను నివారించాలని, భూగర్భ జలాలను పెంపొందించాలని, చెరువులు పరిరక్షించాలని, ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరం తోడ్పడవచ్చు అని అన్నారు. ప్రతి నీటి బొట్టు అమూల్యమైనది. భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించాలంటే ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటి సంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన భాగీదారి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి భువనగిరి మున్సిపాలిటీతో కలిసి ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా పాల్గొని నీటి సంరక్షణకు కట్టుబడి ముందుకు రావలసిందిగా మున్సిపల్ చైర్ పర్సన్ కోరారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.చంద్రప్రకాష్, టౌన్ ప్లానింగ్ అధికారులు మహిళా సంఘాల ఆర్పీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఓకేలో పాక్ దళాల కాల్పులు.. ఆరుగురు పౌరులు మృతి

**పాక్ అణచివేత చర్యలపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం.**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14 :** పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో ఆందోళనలు మరోసారి ఉధృతం అయ్యాయి. రావల్ కోట్ పరిధిలోని న్యూ బస్ టెర్మినల్ సమీపంలో హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పౌరులపై పాకిస్తాన్ భద్రతా దళాలు కాల్పులకు తెగబడ్డాయి. నిరసనకారులను చెదరగొట్టే నెపంతో పాక్ సైనిక, పారామిలిటరీ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో ఆరుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పాక్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా స్థానికుల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన అసంతృప్తి ఈ తాజా రక్తపాతంతో మరింత తీవ్రరూపం దాల్చింది.

**వైట్ హౌస్ చేరిన పీఓకే నిరసన గళం:**

తాజాగా జరిగిన ఈ దారుణానికి సరిగ్గా ఒక రోజు ముందే అమెరికాలోని వాషింగ్టన్‌లో నివసిస్తున్న పీఓకే కమ్యూనిటీ ప్రతినిధులు వైట్ హౌస్ వెలుపల భారీ ప్రదర్శన చేపట్టారు. మహిళలు, పిల్లలతో సహా సుమారు 100 మందికి పైగా ఈ నిరసనలో పాల్గొని తీవ్ర మానవీయ సంక్షోభాన్ని అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకెళ్లారు. పీఓకే పౌర నివాస ప్రాంతాల నుండి పాక్ సైన్యాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు 40 లక్షల మంది ప్రజలను బాహ్య ప్రపంచానికి దూరం చేస్తూ పాక్ ప్రభుత్వం విధించిన ఇంటర్నెట్ బంధనాన్ని (బ్లాకౌట్) ఎండగట్టారు. తమ ప్రాణాలను కాపాడటానికి, మానవీయ సహాయం అందించడానికి భారత్ తక్షణమే జోక్యం చేసుకోవాలని నిరసనకారులు అసాధారణ విజ్ఞప్తి చేశారు. మానవతా దృక్పథంతో పూంచ్, దోడా సెక్టార్ల ద్వారా నియంత్రణ రేఖ ను తెరవాలని కూడా కోరారు.

**ఇది వ్యవస్థీకృత దోపిడే.. పాకిస్తాన్‌పై భారత్ ఆగ్రహం**

పాకిస్తాన్ అక్రమంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల్లో దశాబ్దాలుగా సాగిస్తున్న వ్యవస్థీకృత దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు పీఓకే లో జరుగుతున్న నిరసనలే ప్రత్యక్ష నిదర్శనం అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల సరఫరాను నిలిపివేయడం, పోలీసుల క్రూరత్వం, ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్‌లను అమలు చేయడం వంటి చర్యలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్‌ను భారత్ తీవ్రంగా విమర్శించింది. నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగం చేసిన ఫలితంగా విషాదకరమైన ప్రాణనష్టం జరిగిందని ఆయన అన్నారు. పౌరులపై సాగి

# భువనగిరి పట్టణంలో ఘనంగా ప్రజా బాట – వాక్ ఆన్ లైన్ కార్యక్రమం...

**ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం...**

**ప్రతి వార్డులోని సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తా...**

**పాత స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లు,పాత లైన్ల స్థానంలో కొత్త లైన్లు ఏర్పాటు చేస్తాం....**

**ప్రజల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది...**

**భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**







**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క సహకారంతో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని 1, 2, 7, 15, 16, 34వ వార్డులలో (వాక్ ఆన్ లైన్ ) కార్యక్రమాన్ని మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పిసిసి డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్ విద్యుత్ అధికారులతో కలిసి పలు వార్డ్ లలో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా వంగిపోయిన, పాడైపోయిన విద్యుత్ స్తంభాలు, పాత ట్రాన్స్ఫార్మర్లు మరియు శిథిలావస్థలో ఉన్న విద్యుత్ లైన్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు చైర్మన్ కు వినతి పత్రం అందజేస్తూ, వంగిపోయిన మరియు పాడైపోయిన కరెంటు స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను, పాత ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను, అలాగే పాత లైన్ల స్థానంలో కొత్త విద్యుత్ లైన్లను వెంటనే నూతనంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల వినతులపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి మాట్లాడుతూ, ప్రజల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. వంగిన స్తంభాలు, పాత ట్రాన్స్ఫార్మర్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి, పాత స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లు, పాత లైన్ల స్థానంలో కొత్త లైన్లు మరియు కొత్త స్తంభాలను నూతనంగా ఏర్పాటు చేస్తాం. త్వరలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి వార్డులోని సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తామని చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు కూడా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ కే.సురేష్, డిఈ సంఘం వెంకటేశ్వర్లు, ఎడిఈ పానుగంటి రవీంద్ర చారి, భువనగిరి టౌన్ ఎడిఈ సాయి కృష్ణ, భువనగిరి రూరల్ ఎడిఈ వెంకటేశ్వర్లు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు, ఏలే భువనేశ్వరి, పోలిశెట్టి అనిల్ కుమార్, కుక్కతో పద్మావతి, బొజ్జయిని శారద, చెన్నా స్వాతి, సరిగడ రాజ్యలక్ష్మి, నాజియా రెహమాన్ తదితరులు పాల్గొని ప్రజల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

# హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్: 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా అయ్యే సరుకులపై 20 శాతం సుంకం (టోల్) విధించాలన్న తన ప్రతిపాదనను ఆయన విరమించుకున్నారు. ఈ సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో భారీస్థాయిలో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిపాదించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హం.



# హఫీజ్ సయీద్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిన ఎన్ఐఏ కోర్టు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, సెంట్రల్ డెస్క్ :** గతేడాది జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్ పై జమ్ము కశ్మీర్‌కు చెందిన ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జులై 8వ తేదీన ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడి కేసులో హఫీజ్ సయీద్‌పై ఎన్ఐఏ నేరాభియోగం నమోదు చేసిన విషయం తెలిసిందే. అతడు ప్రస్తుతం పాక్‌లోని పంజాబ్ పావిన్స్‌లో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపింది. అతడు ఉద్దేశపూర్వకంగానే అరెస్టు నుంచి తప్పించుకుంటున్నాడని కోర్టుకు నివేదించింది. కేసులో నిష్పాక్షిత దర్యాప్తు కోసం సయీద్‌ను కస్టడీలోకి తీసుకోవాలని ఎన్ఐఏ పేర్కొన్నది. వాదనలు విన్న కోర్టు.. ఈ మేరకు హఫీజ్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఓటర్లకు అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్






**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు పట్టణంలో 1వ వార్డు 190 బూత్ నందు ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బూత్ లోని ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగ ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి బీజని బాలమణి భాస్కర్ మరియు మండల గిర్ధవర్ భద్రయ్య, వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్, 9వ వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు మరియు కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ దొనకొండ లాస్య కృష్ణా మరియు బూత్ స్థాయి అధికారి మొరిగడి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శరబ్ కృష్ణా, బద్రోదీన్, బాబా, కొంగ రాకేష్, మద్దెల భాను,బోట్ల రాజేష్, బొడ్డు తరుణ్, మణి తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరమ్మ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యురాలు శ్రీమతి ఈశ్వరమ్మ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్, చింతల్‌కుంటలో ఉన్న ఈశ్వరమ్మ యాదవ్ నివాసానికి వెళ్లిన బీర్ల ఐలయ్య ఆమెను ఆప్యాయంగా పలకరించారు. ఈ మధ్య జరిగిన పరిణామాలు దృష్ట్యా చర్చించి సమావేశమయ్యారు. ఆలాంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆలయానికి సంబంధించిన పలు అంశాలపై పరస్పరం చర్చించినట్లు తెలిసింది. అలాగే, యాదగిరిగుట్ట క్షేత్రం ఆధ్యాత్మిక వైభవాన్ని మరింతగా పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భక్తుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ భేటీ స్నేహపూర్వక, మర్యాదపూర్వక వాతావరణంలో జరిగింది. అనంతరం బీర్ల ఐలయ్య, ఈశ్వరమ్మ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె సేవలు దేవస్థానం అభివృద్ధికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

# భారత్ లో తొలి అమెరికా యూనివర్శిటీ క్యాంపస్..! ఆఫర్ చేస్తున్న కోర్సులివే..!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, సెంట్రల్ డెస్క్:** కాలం మారుతోంది. అమెరికాలో భారతీయ వర్సిటీలు క్యాంపస్ లు ఏర్పాటు చేస్తున్నాయి. దీంతో భారతీయ విద్యార్థులకు మరిన్ని అడ్మిషన్లు, అంతర్జాతీయ స్థాయి డిగ్రీలు లభించే అవకాశం కలుగుతోందని అంతా సంతోషిస్తున్నారు. అదే సమయంలో భారత్ కు సైతం అమెరికా యూనివర్శిటీలు తరలివస్తున్నాయి. ఇదే క్రమంలో అమెరికా టెక్ యూనివర్శిటీ ఒకటి ముంబైలో తమ క్యాంపస్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకుంది. దీన్ని యూజీసీ ఆమోదించింది. దీంతో భారత్ లో క్యాంపస్ పెడుతున్న తొలి యూఎస్ వర్సిటీ గా ఇది గుర్తింపు సాధించబోతోంది. ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఇల్లినాయిస్ టెక్) తన ముంబై క్యాంపస్‌ను ప్రారంభించేందుకు యూజీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో యూఎస్ కు చెందిన ఈ టెక్నాలజీ-కేంద్రీకృత పరిశోధనా విశ్వవిద్యాలయం.. సెప్టెంబర్ లో ప్రారంభమయ్యే తన మొదటి బ్యాచ్ కోసం విద్యా కార్యకలాపాలను ప్రారంభించింది. దీంతో ఇందులో విద్యార్థులను చేర్చుకోవడానికి వీలు కలుగుతుంది. ప్రారంభ ఫాల్ 2026 ఇన్‌టేక్ కోసం దరఖాస్తులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఆసక్తిగల విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేట్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, ఫ్యాకల్టీ, క్యాంపస్ గురించిన మరింత సమాచారాన్ని విశ్వవిద్యాలయం యొక్క వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు. ఇల్లినాయిస్ టెక్ ముంబై క్యాంపస్ లో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిజినెస్ , ఇంజనీరింగ్‌లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లతో పాటు, ఇన్నోవేషన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ కోసం రూపొందించిన పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను కూడా అందుబాటులో ఉంచారు. కరికులమ్ లో విద్యాపరమైన కఠినత్వం, ప్రాజెక్ట్-ఆధారిత అభ్యాసం, అంతర్-విభాగ సహకారం , పరిశ్రమ భాగస్వామ్యం కలిసి ఉంటాయి. అధునాతన సాంకేతిక నైపుణ్యాలు, ప్రపంచ స్థాయి అనుభవం, పరిశ్రమకు సిద్ధంగా ఉండే నైపుణ్యం కలిగిన గ్రాడ్యుయేట్ల కోసం భారత్ లో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఈ క్యాంపస్‌ను ఏర్పాటు చేసినట్లు యూనివర్శిటీ తెలిపింది. దీంతో పాటు మొత్తం 15 విదేశీ వర్సిటీలకు యూజీసీ ఈ మధ్యే ఆమోదం తెలిపింది.

# డేటింగ్ యాప్స్‌తో ముసలోడి అరాచకం..14 మంది మహిళలను రేప్ చేసిన వైనం.!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, వెబ్ డెస్క్:** 68 ఏళ్ల వృద్ధుడు అంటే.. మన మైండ్‌లోకి మొదటగా వచ్చే ఆలోచన.. చక్కగా పెన్షన్ తీసుకుంటూ ఇంట్లో కృష్ణా.. రామా అంటూ కాలం వెళ్లదీసేవాళ్లని అనుకుంటాం. కానీ, జర్మనీ లో మాత్రం సీన్ మరోలా ఉంది. ఆన్‌లైన్ డేటింగ్ యాప్‌లను వాడుతున్న మహిళలను టార్గెట్ చేస్తూ.. ఓ 68 ఏళ్ల వృద్ధుడు చేసిన అరాచకం జర్మనీలో ప్రస్తుతం తీవ్ర కలకలం రేపాయి. వేర్వేరు డేటింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అమ్మాయిలు, మహిళలను పరిచయం చేసుకుని, ఆపై వారికి మత్తు మందు ఇచ్చి దాదాపు 14 మంది మహిళలపై లైంగిక దాడికి పాల్పడినట్లుగా సదరు వ్యక్తిపై జర్మన్ ప్రాసిక్యూటర్లు అధికారికంగా చార్జ్‌షీట్ దాఖలు చేసిన ఘటన ఆ దేశంలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

**తెలియకుండా మత్తుమందు ఇచ్చి..**

వివరాల్లోకి వెళితే.. బెర్లిన్‌కు చెందిన నిందితుడు డేటింగ్ యాప్స్‌లో మహిళలను మాటల్లో పెట్టి, తియ్యగా మాట్లాడుతూ బుట్టలో వేసుకునేవాడు. ఆ తర్వాత వారిని తనతో మీట్ అవ్వాలని ఫోర్స్ చేసేవాడు. అనంతరం గదిలోకి వచ్చాక ఆల్కహాల్‌తో పాటు నిద్రమాత్రలు, మత్తు ఇంజెక్షన్లు ఇచ్చి మొదట వాళ్లు స్పృహ కోల్పోయేలా చేసేవాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన తర్వాత వారిపై దారుణంగా అత్యాచారానికి పాల్పడేవాడు. ఆ సమయంలో బాధితులకు కనీసం స్పృహ కూడా లేకపోవడంతో, తమపై ఈ ఘోరం జరిగినట్లుగా వారికి ఎలాంటి గుర్తు ఉండేది కాదు. ఈ క్రమంలోనే మరో నిందితుడిపై జరుగుతున్న విచారణలో భాగంగా లభించిన ఆధారాల ఆధారంగా జర్మనీ పోలీసులు సదరు వృద్ధుడి నివాసంపై ఆకస్మికంగా దాడుల చేశారు. సోదాల్లో నిందితుడి ఇంట్లో లభించిన పెన్‌డ్రైవ్‌లు చూసి పోలీసుల మైండ్‌బ్లాంక్ అయింది. అందులో డేటింగ్ యాప్స్ ద్వారా పరిచయం అయిన సదరు మహిళలపై చేసిన లైంగిక దాడులకు సంబంధించిన అనేక వీడియోలు లభ్యమయ్యాయి. నిత్యం అవి చూస్తూ ఎంజాయ్ చేసే వాడని తెలుస్తోంది. ఈ మేరకు నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**58 మంది బాధితులు ఉండే చాన్స్..**

అయితే, ప్రస్తుతం నిందితుడి వద్ద లభించిన ఆధారాల మేరకు.. 14 మంది మహిళలపై జరిగిన 22 అత్యాచార ఘటనలకు సంబంధించి నిందితుడిపై కఠినమైన సెక్షన్లను పోలీసులు నమోదు చేసినట్లుగా తెలుస్తోంది. అయితే, ఈ కేసులో సుమారు 58 మంది మహిళలు బాధితులుగా ఉండే అవకాశం ఉందని ప్రాసిక్యూటర్లు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం కేసులో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. ఇక ఈ రోజుల్లో డేటింగ్ యాప్స్ వాడే యువత ఎంత అప్రమత్తంగా ఉండాలో ఈ ఘటన మరోసారి డేంజర్ బెల్స్‌ను మోగించింది.

# రూపాయి చరిత్రలోనే బ్లాక్ డే.. ఒక్క రోజులోనే అత్యంత కనిష్ఠానికి పతనం!



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, సెంట్రల్ డెస్క్: భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మళ్లీ రాజుకోవడం, అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమనడంతో భారత రూపాయి విలువ ఘోరంగా పడిపోయింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే మంగళవారం ఒక్కరోజే రూపాయి ఏకంగా 62 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 96.30 వద్ద ముగిసింది. అంతకుముందు సోమవారం నాడు కూడా రూపాయి విలువ 30 పైసలు క్షీణించి 95.68 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. కేవలం రెండు రోజుల్లోనే రూపాయి ఈ స్థాయిలో పతనం కావడం దేశీయ మార్కెట్లను కలవరపెడుతోంది.

**రూపాయి పతనానికి ప్రధాన కారణాలు ఇవే..**

అంతర్జాతీయంగా చమురు రవాణాకు కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' గుండా సరఫరాకు ఆటంకాలు ఎదురవుతాయనే ఆందోళనలతో బ్రెంట్ క్రూడాయిల్ ధర ఒక్కసారిగా 3.75 శాతం పెరిగి బ్యారెల్‌కు 86.42 డాలర్లకు చేరింది. ప్రపంచవ్యాప్తంగా అస్థిరత పెరిగినప్పుడు పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తిగా భావించే అమెరికన్ డాలర్ వైపు మొగ్గు చూపుతారు. దీంతో డాలర్‌కు విపరీతంగా డిమాండ్ పెరిగి రూపాయిపై ఒత్తిడి పడింది. భారత్ తన అవసరాలకు కావాల్సిన ముడిచమురులో 85 శాతానికి పైగా ఇతర దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. చమురు ధరలు పెరగడం వల్ల దిగుమతి బిల్లు భారీగా పెరిగి, డాలర్ల రూపంలో చెల్లింపులు ఎక్కువగా చేయాల్సి వస్తుంది. ఇది దేశ విదేశీ మారక నిల్వలపై ప్రభావం చూపి రూపాయిని మరింత బలహీనపరుస్తోంది.

**స్టాక్ మార్కెట్లు కూడా కుదేలు!**

రూపాయి పతనం, అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావం దేశీయ షేర్ మార్కెట్లపై తీవ్రంగా పడింది. మంగళవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 561.46 పాయింట్లు నష్టపోయి 77,054.94 వద్ద స్థిరపడగా.. నిఫ్టీ 158.95 పాయింట్లు పతనమై 24,052.05 వద్ద ముగిసింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు సోమవారం ఒక్కరోజే రూ. 3,062.27 కోట్ల విలువైన షేర్లను అమ్మేసి బయటకు వెళ్లిపోవడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

# బోనాల జాతరకు సర్వం సిద్ధం.. భక్తులకు కట్టుదిట్టమైన భద్రత





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, తెలంగాణ బ్యూరో:** ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు.. భాగ్యనగరం మొత్తం బోనాల శోభతో పులకించిపోతుంది. హైదరాబాద్ లో ఎటు చూసినా సందడే సందడి వాతావరణం నెలకొని ఉంటుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ నిలుస్తూ వస్తోంది. ఇక ఈ ఏడాది జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు బోనాల పండగ ఘనంగా జరగనుంది. హైదరాబాద్- సికింద్రాబాద్ జంట నగరాల్లో బోనాల ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో లక్షలాది మంది భక్తులు ఆలయాలకు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్.. అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ బోనాల పండగపై సమీక్ష నిర్వహించారు. జూలై 16న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనాల ఉత్సవాలతో మొదలవుతుంది. అలాగే 20,21, 22 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవ ఉత్సవాలు జరుగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు 20 న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఎదుర్కోలు ఉత్సవం, 21 వ తేదీన అమ్మవారి కల్యాణం, 22వ తేదీన రథోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇక ఆగస్టు 2 న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, ఆగస్టు 3న రంగం కార్యక్రమం, ఆగస్టు 09 న లాల్ దర్వాజా సింహ వాహిని అమ్మవారి బోనాలు జరుగుతాయని ఈ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు బోనాల పండగ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 3,427 ఆలయాలకు రూ.15.05 కోట్ల నిధులు విడుదల చేసింది. ఉత్సవాలను వైభవంగా జరిపేందుకు ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ శాఖ, పోలీసు , ఆరోగ్య శాఖల సమన్వయంతో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# ఏపీలో కోవిడ్ మరణాలు: రాష్ట్రాన్ని వణికిస్తున్న ఒమిక్రాన్ కొత్త సబ్‌వేరియయంట్..?




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, ఏపీ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. ఏపీలోని కడప జిల్లాలో ఇద్దరు కోవిడ్-19తో మృతిచెందడంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. 2022 తర్వాత ఏపీలో కోవిడ్ సంబంధిత మరణాలు సంభవించడం ఇదే తొలిసారి. ఇదిలా ఉండగా.. మరో 8 మందికి కూడా వైరస్ సోకినట్లు నిర్ధారణ అయిందని.. వారిని పర్యవేక్షిస్తున్నామని ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే ఇవి చెదురుమదురు కేసులు మాత్రమేనని.. వీటిని కొత్త వ్యాప్తిగా పరిగణించాల్సిన అవసరం లేదని తెలిపారు.

**ఆ రెండు మరణాలు ఎలా సంభవించాయి?**

తొలి బాధితుడు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థలో చేరిన 60 ఏళ్ల వ్యక్తి. ఆ తర్వాత అతడిని పొరుగు రాష్ట్రమైన తమిళనాడులోని వెల్లూరులో ఉన్న క్రిస్టియన్ మెడికల్ కాలేజీకి తరలించారు. ఆ రోగికి మధుమేహం, కిడ్నీ వ్యాధితో సహా అనేక ఇతర అనారోగ్య సమస్యలు ఉండగా.. జూన్ 28న చికిత్స పొందుతూ మరణించాడు. మరణానంతరం నిర్వహించిన ఆర్టీ-పీసీఆర్ పరీక్షలో అతనికి కోవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఆ తర్వాత జులై 7న కడపలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరిన 46 ఏళ్ల వ్యక్తి మరణించాడు. తీవ్ర ఆయాసం, నిరంతర దగ్గుతో ఆసుపత్రిలో చేరిన ఆ రోగి.. రెండు ఊపిరితిత్తులు తీవ్రంగా దెబ్బతినడం, న్యుమోనియా కారణంగా మరణించాడు. అతనికి ఛాతీ సీటీ స్కాన్ చేసినప్పుడు, కోవిడ్-19 కారణంగా ఊపిరితిత్తులు తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు.

**చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం**

ఈ కేసులు అకస్మాత్తుగా వెలుగులోకి రావడంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ కాంటాక్ట్ ట్రేసింగ్, టెస్టింగ్ చర్యలను ప్రారంభించింది. "కడపలో ఐదు కేసులు గుర్తించగా.. మిగిలిన మూడు వారి కాంటాక్టులు కావడం విశేషం. మేము పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాము. ఇది చెదురుమదురు కేసులు కాబట్టి భయపడాల్సిన అవసరం లేదు" అని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు . ఇది వ్యాప్తి కాదని.. నిఘా, కాంటాక్ట్ ట్రేసింగ్ చర్యలు ఇప్పటికే అమలులో ఉన్నాయని ఆయన చెప్పారు. అయితే ఈ కేసులు అకస్మాత్తుగా పెరగడానికి ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌కు వైరస్ రకం కారణమా అనే విషయంపై వైద్యులు ఆందోళన చెందుతున్నారు. పేషెంట్లలో శ్వాసకోశ ఇబ్బందులు ఉన్నందువల్ల దీనికి తీవ్రమైన ఒమిక్రాన్ సబ్‌వేరియంట్ కారణమై ఉండవచ్చని అనుమానిస్తున్నట్లు కడప జిల్లా ఆస్పత్రికి చెందిన ఓ వైద్యుడు వెల్లడించారు.

**ఇది ఆందోళన కలిగించే విషయమా?**

కోవిడ్ ఒమిక్రాన్ వేరియంట్ అత్యంత అంటువ్యాధిగా పరిగణించబడుతుంది. ఇది ఊపిరితిత్తులలో కూడా వేగంగా వ్యాపిస్తుంది. ఈ ఒమిక్రాన్ వేరియంట్ వ్యాప్తితో దేశంలోని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు మొదట్లో కుప్పకూలిపోయాయి. గత డెల్టా వేవ్‌లలా కాకుండా, ఈ ఒమిక్రాన్ వేవ్ వల్ల పిల్లలు కూడా ప్రభావితమయ్యారు. అయితే జనాభాలో రోగనిరోధక శక్తి పెరగడం వల్ల, మునుపటి వేరియంట్‌లతో పోలిస్తే ఒమిక్రాన్ ఇన్ఫెక్షన్లు సాధారణంగా సగటున తక్కువ తీవ్రమైన వ్యాధిని కలిగించాయి. గత 6 రోజులుగా కొత్త కేసులు ఏపీ నమోదు కాలేదని.. ఐదుగురు నిపుణులతో కూడిన కమిటీ కూడా కొత్త సబ్‌వేరియంట్ వచ్చే అవకాశం లేదని తేల్చి చెప్పిందని రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ స్పష్టం చేశారు.

**ఇప్పుడు ఏం చేయాలంటే?**

ఏపీలో అకస్మాత్తుగా కోవిడ్ మరణాలు నమోదు కావడంతో ప్రజల్లో కాస్త ఆందోళన మొదలైనప్పటికీ.. వైద్యారోగ్య శాఖ మాత్రం పరిస్థితి అదుపులోనే ఉందని స్పష్టం చేస్తోంది. ప్రస్తుతానికి ప్రభుత్వం వేచి చూసే ధోరణిని అవలంభిస్తున్నప్పటికీ.. వ్యక్తిగత స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

# “ఎల్–నినో”కు తెలంగాణ రెడీ.. రైతుల కోసం మూడు దశల కార్యాచరణ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, తెలంగాణ డెస్క్ :**
వానాకాలం--2026లో ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ సిద్ధం చేసింది. రైతులకు నష్టం జరగకుండా మూడు దశల కంటింజెన్సీ ప్లాన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇక్రిశాట్‌లో శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి విస్తృత సమీక్ష నిర్వహించారు.

**మూడు దశల్లో ముందస్తు ప్రణాళిక**

జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రాతిపదికగా తీసుకుని వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. వర్షాలు ఆలస్యమైనా రైతులకు విత్తనాల కొరత లేకుండా ముందుగానే భారీ స్థాయిలో నిల్వలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాల వారీగా ప్రత్యేక ప్రణాళికలు కూడా సిద్ధంగా ఉంచారు.

**జిల్లాల వారీగా పరిస్థితులపై నిత్య పర్యవేక్షణ**

ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుండగా, మరికొన్ని జిల్లాల్లో లోటు కనిపిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి సూచించారు. పరిస్థితులను బట్టి వెంటనే చర్యలు చేపట్టేలా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

**ప్రతి వారం మండలాల వారీగా ప్రత్యేక బులెటిన్**

ఎల్-నినో పరిస్థితులపై రైతులకు ఖచ్చితమైన సమాచారం అందించేందుకు ప్రతి వారం మండలాల వారీగా వ్యవసాయ--వాతావరణ బులెటిన్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వర్షపాతం, ఉష్ణోగ్రతలు, నేల తేమ, భూగర్భ జలాల స్థితి, సాగునీటి లభ్యత, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితి, రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు వంటి అంశాలు పొందుపరుస్తారు.

**శాస్త్రవేత్తల సూచనలు రైతుల వద్దకే**

వర్షాలు పడిన తర్వాతే విత్తనాలు వేయడం, నేల తేమను కాపాడే పద్ధతులు పాటించడం, సరైన సమయంలో ఎరువులు వినియోగించడం, తక్కువ నీటితో సాగు చేసే విధానాలను అమలు చేయడం వంటి శాస్త్రీయ సూచనలను ప్రతి రైతుకు చేరవేయాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించనున్నారు.

**వరి రైతులకు ప్రత్యేక మార్గదర్శకాలు**

వరి సాగు చేస్తున్న రైతులు నారు నిర్వహణ, నాటే దూరం, ఎరువుల వినియోగం, నీటి పొదుపు పద్ధతులపై శాస్త్రవేత్తలు సూచించిన మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. ఇంకా నారు వేయని రైతులు తక్కువ కాలంలో పండే రకాలతో పాటు ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను పరిశీలించాలని తెలిపారు.

**ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి**

నీటి లభ్యత తక్కువగా ఉండే ప్రాంతాల్లో వరికి బదులుగా మొక్కజొన్న, సజ్జలు, రాగులు, కందులు, మినుములు, నువ్వులు, పొద్దుతిరుగుడు, అలసందలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక రైతులకు మేలు చేస్తుందని అధికారులు సూచించారు.

**మొక్కజొన్న, పత్తి రైతులకు అప్రమత్తత**

ఇప్పటికే మొలక దశలో ఉన్న మొక్కజొన్న, పత్తి పంటలకు వచ్చే రెండు వారాలు కీలకమని నిపుణులు చెబుతున్నారు. వర్షాభావం కొనసాగితే నేల తేమను కాపాడేందుకు కలుపు నియంత్రణ, తేమ సంరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు.

**విత్తనాలు, ఎరువుల కొరత ఉండదని భరోసా**

మూడు దశల కార్యాచరణకు అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులపై ముందుగానే అంచనాలు పూర్తి చేసి నిల్వలు సిద్ధం చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. మార్క్‌ఫెడ్, విత్తన సంస్థలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో రైతులకు ఎలాంటి కొరత రాకుండా చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు.

**‘రైతు నేస్తం’లో ఎల్-నినోపై ప్రత్యేక అవగాహన**

రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ఎల్-నినో ప్రభావాలు, నీటి యాజమాన్యం, నేల తేమ సంరక్షణ, ప్రత్యామ్నాయ సాగు, వాతావరణ ఆధారిత వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నారు. ప్రతి రైతు పరిస్థితులకు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకునేలా వ్యవసాయ శాఖ మార్గనిర్దేశం చేయనుంది.

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

ఎల్-నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నా రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. శాస్త్రవేత్తల సూచనలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



# ఎస్ఐఆర్ ఫారమ్స్ ప్రజలకు నింపిస్తున్న బిఎల్ఎ లు కర్రె చంద్రశేఖర్, శిఖ రమేష్ గౌడ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్వో లకు ఫారం నింపి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్, టి.ఆర్.పి నాయకులు శిఖ రమేష్ గౌడ్ మాట్లాడతూ, ఎన్యుమరేషన్ ఫామ్ ఇవ్వకపోతే ఏమైతది ఏమి కాదు మా ఓట్లు ఎటు పోవు ఎవరు తీసివేస్తారు లే అనే భ్రమలో ఎవ్వరు ఉండొద్దని, మేము ఇక్కడనే పుట్టినాము ఇక్కడనే పెరిగినాము కదా మా ఓట్లు ఎక్కడి కి8 పోతాయి అనే ఆలోచన లో ఎవ్వరు కూడా అనుకోవద్దు అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారు తీసుకొచ్చిన ఈ ఎస్ఐర్ మ్యాపింగ్ విధానాన్ని దయచేసి ఎవరు కూడా నిర్లక్ష్యం చేయవద్దు చాలా మందికి అవగాహన లేక నిర్లక్ష్యం చేస్తూన్నారు దీన్ని పటిష్టంగా తీసుకోవాలని కోరుతున్నామన్నారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ మీరు పుట్టిన స్థలంలో లేరు ఎన్నో ఏళ్లుగా కిరాయికి ఉండి సొంత ఇండ్లు ఉండి కూడా బ్రతుకు దెరువు కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళ్ళరు. దయచేసి దీనిపై శ్రద్ధ పెట్టండి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించండి ఎస్ఐర్ ని అశ్రద్ధ చేయొద్దని అన్నారు. మీ ఓటర్ ఐడిని ఈసిఐ. కామ్ ద్వారా మీ స్లిప్పు ఎక్కడ ఉందో మీ ఓటర్ ఐడి ఎక్కడ ఉందో తెలుసుకొని అక్కడి నుండి ఎస్ఐర్ ఫారం తెచ్చుకోండి దాన్ని నింపి తిరిగి బిఎల్ఓ లకి ఇస్తే మీ ఓటు భద్రంగా ఉంటుంది ఈ ఎస్ఐర్ ఫారం ఆన్లైన్ కూడా నింపవచ్చు లేకపోతే భారత దేశ చట్ట ప్రకారం స్వదేశీయులు కాకుండా విదేశీయులు లాగా బతకాలి కాబట్టి భారత పౌరుడిగా మనం ఉండాలంటే ఇక్కడ



నివాసించాలంటే మీరు కచ్చితంగాఎస్ఐర్ మ్యాపింగ్ తప్పకుండా చేసుకోవాలన్నారు. మీకు ఇచ్చే ఓటర్ ఫామ్ లో ప్రతిదీ భర్తీ చేయండి తప్పులు చేయకండి తప్పుగా రాయకండి మీ ఓటును కోల్పోకండి అని ఓటరులకు వివరించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్వో లు జీడిమడ్ల మంజుల, ఒగ్గు సిద్ధమ్మ, పల్లెపాటి అరుణ, గ్రామ ఓటర్లు మోటే శేఖర్, చెక్క వెంకటేశం, కళ్లెం రాము, బరిగే బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# హెచ్.పి.సి.ఎల్ గోల్డెన్ ఛాన్స్.. నెలకు రూ.2,80,000ల జీతంతో ఉద్యోగాలు..!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, సెంట్రల్ డెస్క్ :
ప్రముఖ చమురు సంస్థ హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నిరుద్యోగ యువతకు శుభవార్త ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విభాగాల్లో మొత్తం 116 ఖాళీల భర్తీకి అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా జూనియర్ ఎగ్జిక్యూటివ్, సీనియర్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్.. మేనేజర్, చీఫ్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వంటి పలు పోస్టులను భర్తీ చేయనుంది. ప్రభుత్వ రంగంలో స్థిరమైన ఉద్యోగంతో పాటు ఆకర్షణీయమైన వేతనం కోరుకునే అభ్యర్థులకు ఇది మంచి అవకాశం.అర్హత కలిగిన అభ్యర్థులు 2026 జూలై 20 వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పోస్టును బట్టి కంప్యూటర్ ఆధారిత పరీక్ష, గ్రూప్ టాస్క్, వ్యక్తిగత ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేపట్టనున్నారు. దేశంలోని ప్రముఖ మహారత్న ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటి. ఇక్కడ ఉద్యోగం సాధిస్తే స్థిరమైన కెరీర్, ఆకర్షణీయమైన వేతనం, పదోన్నతులు, ఉద్యోగ భద్రతతో పాటు దేశవ్యాప్తంగా పనిచేసే అవకాశం కూడా లభిస్తుంది. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ అర్హత కలిగిన యువతకు ఇది అత్యుత్తమ అవకాశంగా చెప్పొచ్చు.

మొత్తం పోస్టులు: 116

**పోస్టుల వివరాలు..**

జూనియర్ ఎగ్జిక్యూటివ్ (కెమికల్) – 37 పోస్టులు.
జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఫైర్,సేఫ్టీ) – 17 పోస్టులు.
**సీనియర్ ఆఫీసర్ – 52 పోస్టులు.**
అసిస్టెంట్ మేనేజర్ / మేనేజర్ (ప్రాజెక్ట్స్) – 5 పోస్టులు.
చీఫ్ మేనేజర్ / డిప్యూటీ జనరల్ మేనేజర్ – 1 పోస్టు
మేనేజర్ – 4 పోస్టులు.

**విద్యార్హతలు..**

పోస్టును అనుసరించి అభ్యర్థులు సంబంధిత విభాగంలో బీటెక్, బీఈ లేదా ఎంబీఏ పూర్తి చేసి ఉండాలి. కెమికల్ ఇంజినీరింగ్, ఫైర్ అండ్ సేఫ్టీ, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ తదితర సంబంధిత స్పెషలైజేషన్లలో అర్హత ఉండాలి. సీనియర్ స్థాయి పోస్టులకు సంబంధిత రంగంలో నిర్ణీత సంవత్సరాల పని అనుభవం తప్పనిసరిగా ఉండాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

**వయోపరిమితి..**

వయోపరిమితి పోస్టులను బట్టి మారుతుంది. కనీస వయస్సు, గరిష్ట వయస్సు మరియు రిజర్వేషన్ వర్గాలకు వర్తించే వయోసడలింపు వివరాలను అధికారిక నోటిఫికేషన్‌లో చూడాలని హెచ్‌పీసీఎల్ సూచించింది.

**వేతన వివరాలు..**

ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతనంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో లభించే ఇతర ప్రయోజనాలు కూడా అందిస్తారు.
జూనియర్ ఎగ్జిక్యూటివ్: నెలకు రూ.30,000 నుంచి రూ.1,20,000 వరకు.
సీనియర్ ఆఫీసర్, మేనేజర్ తదితర పోస్టులు: నెలకు రూ.60,000 నుంచి రూ.2,80,000 వరకు.
అదనంగా డీఏ, హెచ్‌ఆర్ఏ, మెడికల్ సదుపాయాలు, పీఎఫ్, గ్రాట్యుటీ, లీవ్ బెనిఫిట్స్, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు వంటి అనేక సౌకర్యాలు కూడా లభించే అవకాశం ఉంది.

**ఎంపిక విధానం..**

కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సి.బి.టి)
గ్రూప్ టాస్క్ / గ్రూప్ డిస్కషన్ (పోస్టును బట్టి)
వ్యక్తిగత ఇంటర్వ్యూ
డాక్యుమెంట్ వెరిఫికేషన్.
వైద్య పరీక్ష.
పోస్టును బట్టి ఎంపిక విధానంలో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది.

**దరఖాస్తు విధానం..**

అభ్యర్థులు హెచ్‌పీసీఎల్ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి ముందుగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి. అనంతరం ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌లో వ్యక్తిగత వివరాలు, విద్యార్హతలు నమోదు చేసి అవసరమైన పత్రాలను అప్లోడ్ చేయాలి. దరఖాస్తు ఫీజు ఉంటే చెల్లించి చివరగా ఫారమ్‌ను సబ్మిట్ చేయాలి. భవిష్యత్తు అవసరాల కోసం అప్లికేషన్ ప్రింట్ తీసుకుని భద్రపరచుకోవడం మంచిది.

**దరఖాస్తు గడువు..**

ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: ఇప్పటికే ప్రారంభం.
దరఖాస్తుల చివరి తేదీ: 20 జూలై 2026.
మరిన్ని వివరాలు కోసం హెచ్‌పీసీఎల్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి. అర్హత కలిగిన అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవడం మంచిది.




# హార్మూజ్‌లో యూఏఈ ట్యాంకర్‌లపై ఇరాన్ దాడి.. భారతీయుడు మృతి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, సెంట్రల్ డెస్క్:**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. ఇరాన్–అమెరికా మధ్య యుద్ధ వాతావరణం తీవ్రస్థాయికి చేరింది. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధి వేదికగా ఇరు దేశాల మధ్య పరస్పరం భీకర దాడులు జరుగుతున్నాయి. తాజాగా యూఏఈకు చెందిన రెండు వాణిజ్య చమురు నౌకలపై ఇరాన్ క్షిపణులతో దాడులకు పాల్పడింది. ఈ దాడుల కారణంగా ఒక భారతీయ సిబ్బంది మృతి చెందాడు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిలో ఆరుగురు భారతీయులు, ఇద్దరు ఉక్రెయిన్ పౌరులు ఉన్నారు. ఈ విషయాన్ని యూఏఈ రక్షణశాఖ స్పష్టం చేసింది.అమెరికా– ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఎవరైనా హార్మూజ్ జలసంధిని దాటే ప్రయత్నం చేస్తే.. దాడి చేస్తామంటూ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది ఇరాన్. అయితే ఇరాన్ హెచ్చరికల్ని బేఖాతరు చేస్తూ హార్మూజ్ జలసంధిని దాటేందుకు యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు చెందిన రెండు ట్యాంకర్స్ ప్రయత్నించగా.. ఇరాన్ క్షిపణులతో దాడులు చేపట్టింది. దాంతో రెండు నౌకల్లోనూ భారీగా మంటలు చెలరేగాయి. వాటిని తిరిగి అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు నౌకలు దగ్ధమైన నేపథ్యంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు పలువురు అంచనా వేస్తున్నారు.మరోవైపు తమ చమురు ట్యాంకర్లపై దాడిని యూఏఈ తీవ్రంగా ఖండించింది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించింది. ఇరాన్ ఇలా రెచ్చగొట్టే విధంగా చర్యలకు పాల్పడటం మానుకోవాలని హెచ్చరించింది. తమ దేశ భద్రత, ప్రయోజనాల కోసం అవసరమైన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని పేర్కొంది. ఇదే విషయంపై యూఏఈ విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. మృతి చెందిన భారతీయుడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది.

**ఈ ఘటనపై భారత్ వెంటనే స్పందించి..**

దిల్లీలోని విదేశాంగ శాఖ కార్యాలయంలో అత్యున్నత సమావేశం ఏర్పాటు చేసింది. ఇరాన్ రాయబారుల ప్రతినిధుల బృందం ముందు నిరసన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ నౌకల్లో పని చేసే భారత సిబ్బంది భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. దాడులు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని స్పష్టం చేసింది.

# పాఠశాలలో భద్రత కరువు.. మధ్యాహ్న భోజన గదిలో విషసర్పాల సంచారం.. విద్యార్థుల ప్రాణాలపై ఆందోళన





**హైదరాబాద్ పల్స్, జూలై 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వంట సామాగ్రి నిల్వ గదిలో నెలకొన్న భద్రతా లోపాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ ఆరోపించారు. గదిలోని కిటికీలకు రక్షణ డోర్లు లేకపోవడంతో విషసర్పాలు, తేళ్లు, ఇతర విషపురుగులు సులభంగా లోపలికి ప్రవేశిస్తున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన పాఠశాల ప్రాంగణంలోనే ఇలాంటి పరిస్థితులు ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. వంట సామాగ్రి నిల్వ చేసే గదిలో విషసర్పాలు సంచరిస్తుండటం వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పలుమార్లు పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని అన్నారు. వెంటనే వంట సామాగ్రి గది కిటికీలకు భద్రతా డోర్లు ఏర్పాటు చేయడంతో పాటు గదిని పూర్తిగా సురక్షితంగా మార్చాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విషసర్పాలు రాకుండా చర్యలు చేపట్టాలని కొత్త లక్ష్మణ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలకు ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, చిన్నారుల భద్రత విషయంలో అధికారులు ఇకనైనా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# మన వానల్ని లాగేసుకున్న చైనా.. డ్రాగన్ కంట్రీని వణికిస్తోన్న 'బావి' టైఫూన్!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, సెంట్రల్ డెస్క్:**
ప్రకృతి విలయతాండవానికి చైనా వణికిపోతోంది. పసిఫిక్ మహాసముద్రంలో పుట్టి, ఫ్రాన్స్ దేశమంత భారీ వైశాల్యంతో విస్తరించిన 'బావి' టైఫూన్ చైనాలో తీవ్ర బీభత్సం సృష్టిస్తోంది. తీరం దాటినప్పటికీ ఈ తుఫాను ప్రభావం తగ్గకపోగా, ఈశాన్య ప్రావిన్సులపై దీని ప్రతాపం కొనసాగుతోంది. ముఖ్యంగా లియావోనింగ్, జిలిన్ ప్రాంతాలను ముంచెత్తుతున్న భారీ వర్షాలు, వరదల కారణంగా ఇప్పటివరకు 2.6 లక్షల మందికి పైగా జనాన్ని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ తుఫాను సృష్టించిన భీభత్సం అంతా ఇంతా కాదు. యావోనింగ్ రాజధాని షెన్యాంగ్‌లో వరద తీవ్రతకు ఒక లైట్‌హౌస్ వద్ద ఉన్న భారీ హైటెన్షన్ కరెంట్ లైన్ తెగిపోయింది. అది వరద నీటిపై తేలుతూ, బ్రిడ్జీల కిందుగా కొట్టుకుపోతున్న భయంకరమైన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి. పరిస్థితులు ప్రమాదకరంగా మారడంతో నగరాల్లోని స్కూళ్లు, కోచింగ్ సెంటర్లకు అధికారులు సెలవులు ప్రకటించగా, రవాణా సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. పసిఫిక్ ప్రాంతంలో అత్యంత ఎక్కువ కాలం.. 13 రోజులు మనుగడ సాగించిన ఉష్ణమండల తుఫాన్‌గా ఇది రికార్డు సృష్టించింది.

**ఉత్తర చైనా వైపు భారీ తేమ ప్రవాహం**
ఈ తుఫాను కేంద్రభాగం (వార్మ్ కోర్) చాలా బలంగా ఉండటం వల్ల సముద్రం నుంచి సేకరించిన భారీ తేమను ఇది ఉత్తర చైనా, కొరియా ద్వీపకల్పం వైపు మోసుకెళ్తోంది. పర్వత ప్రాంతాలు, వెచ్చని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఈ తుఫానుకు నిరంతరం శక్తిని అందిస్తుండటంతో గాలి వేగం తగ్గినా కొండపోత వర్షాలు మాత్రం కురుస్తూనే ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 300 నుండి 450 మిల్లీమీటర్ల మేర రికార్డు స్థాయి వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

**భారత రుతుపవనాలపై 'బావి' దెబ్బ..**
ఈ 'బావి' తుఫాను ప్రభావం భారతదేశంపై కూడా తీవ్రంగా పడింది. భారత్‌కు వర్షాలు తీసుకురావాల్సిన నైరుతి రుతుపవనాల గాలులను ఈ శక్తివంతమైన తుఫాను తనవైపునకు లాగేసుకుంది. దీనికి తోడు పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన బలమైన ఎల్‌నినో ప్రభావం కూడా తోడవడంతో బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనాలు ఏర్పడకుండా ఆటంకం కలిగింది. ఫలితంగా భారత ఉపఖండంలో గత కొన్ని రోజులుగా వర్షాలు తగ్గిపోయి, తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి.
త్వరలోనే భారత్‌కు ఊరట..అయితే, భారత్‌కు ఒక సానుకూల వార్త అందుతోంది. ఈనెల 6వ తేదీన 'బావి' తుఫాను చైనాలో తీరం దాటి క్రమంగా బలహీనపడింది. దీనివల్ల రుతుపవన గాలులు మళ్లీ భారతదేశం వైపు మళ్లడానికి మార్గం సుగమమైందని ప్రైవేట్ వాతావరణ సంస్థ 'స్కైమెట్' అంచనా వేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో నేటి నుంచి వాయవ్య బంగాళాఖాతంలో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడి, ఆ తర్వాత 16 లేదా 17వ తేదీల్లో ఉత్తర బంగాళాఖాతంలో ఒక బలమైన అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. దీనితో దేశంలో మళ్లీ వర్షాలు పుంజుకునే అవకాశం ఉంది.

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

# దమ్ముంటే నా సవాల్‌ను హరీష్ రావు స్వీకరించాలి: ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య

## హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : మాజీ మంత్రి హరీష్ రావుపై తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. హరీష్ రావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఒకవైపు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంస్థలను విమర్శిస్తూ మరోవైపు అదే సంస్థలతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, "హరీష్ రావు శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలకు పాలు సరఫరా చేస్తున్నారని, 'మిల్కీ డైరీ' సంస్థకు ఆయనకు సంబంధం ఉందో లేదో ప్రజలకు స్పష్టం చేయాలి" అని డిమాండ్ చేశారు. మిల్కీ పాల సంస్థను హరీష్ రావు సతీమణి నిర్వహిస్తున్నారని, తన్నీరు శ్రీనిత పేరుతో ఆ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. హరీష్ రావుకు 24 గంటల గడువు ఇస్తున్నామని, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా మిల్కీ సంస్థతో తనకు సంబంధం ఉందో లేదో బహిరంగంగా ప్రకటించాలని సవాల్ విసిరారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంస్థలతో దొంగచాటుగా వ్యాపారం చేస్తూ, ప్రజల ముందు మాత్రం ఆంధ్ర సంస్థలను విమర్శించడం హరీష్ రావుకు అలవాటైందని ఆరోపించారు. తన మిల్కీ సంస్థ ప్రయోజనాల కోసం విజయ డైరీ, మదర్ డైరీ వంటి సంస్థలను నష్టాలపాలు చేశారని కూడా విమర్శించారు. హరీష్ రావు యాదగిరిగుట్టకు వచ్చినా, అసెంబ్లీకి వచ్చినా తనకు అభ్యంతరం లేదని, ఎక్కడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని బీర్ల ఐలయ్య తెలిపారు. "దమ్ముంటే నా సవాల్‌ను హరీష్ రావు స్వీకరించాలి" అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ద్వారా సంపాదించిన డబ్బుతోనే మిల్కీ డైరీ ఏర్పాటు చేశారని బీర్ల ఐలయ్య ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావు ఇద్దరూ తెలంగాణ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇద్దరు నేతలకు మతి భ్రమించిందని విమర్శించారు. కేటీఆర్ పాదయాత్ర ప్రకటించగానే హరీష్ రావుకు కూడా పాదయాత్ర గుర్తుకు వచ్చిందని, కేటీఆర్‌ను రాజకీయంగా అడ్డుకునేందుకే హరీష్ రావు పాదయాత్ర చేపడుతున్నారని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు బయటపడతాయనే భయంతో బీజేపీతో బీఆర్ఎస్ నేతలు చీకటి ఒప్పందం చేసుకున్నారని బీర్ల ఐలయ్య ఆరోపించారు.




# శివచరణ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

## బహిరంగ క్షమాపణకు యాదవ సంఘాల డిమాండ్

**హైదరాబాద్ పల్స్ జూలై 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
యాదగిరి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్‌పై శివ చరణ్ రెడ్డి, చేసిన ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ డోర్నకల్ గాంధీ సెంటర్‌లో మంగళవారం రోజు యాదవ సంఘాలు, బీసీ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత యాదవ సమితి మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనలో జక్కిడి శివచరణ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కావని పేర్కొన్నారు. యాదాద్రి ట్రస్ట్



బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్‌కు జక్కిడి శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో యాదవ సంఘాలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే మహిళను అవమానించేలా వ్యవహరించిన నాయకుడిపై కాంగ్రెస్ పార్టీ తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవాన్ని కాపాడేందుకు అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. భారత యాదవ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దాసరి నాని యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్త వీరన్న, వీరబోయిన రాజేష్, దాసరి నాగరాజు, పచ్చిపాల మల్లేశం, జలా సీతారాములు, జాల రమేష్, జక్కుల సురేష్, కొత్త ఉపేందర్, దాసరి మల్లేశం, కొత్త వంశీ, పచ్చిపాల శివ, తరుణ్, నవాబ్, బి.ఆర్. రమణతో పాటు యాదవ సంఘం నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాబాద్ ఆరుగురి హత్యల కేసు.. పూర్తి క్రైమ్ టైమ్‌లైన్ ఇదే..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, తెలంగాణ బ్యూరో:**
తెలంగాణవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా షాబాద్ ఆరుగురి హత్యల కేసు ఒక విషాదాంతంతో ముగిసింది. తనను తిరస్కరించిందనే కక్షతో ఒకే రాత్రి ఆరుగురిని విచక్షణా రహితంగా నరికి చంపిన ఉన్మాది రాజ్‌కుమార్, చివరకు హైదరాబాద్ శివార్లలో శవమై తేలాడు. దీంతో రాష్ట్ర చరిత్రలోనే అత్యంత అమానుషమైన ఒక సంచలన క్రిమినల్ కేసుకు తెరపడింది. ఈ దారుణ ఉదంతం మే నెలలో ప్రారంభమై, జులై 13 నాటికి హంతకుడి ఆత్మహత్యతో ముగిసేవరకు జరిగిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించారు.

**వివాదం ఎక్కడ మొదలైంది?**
ఈ ఘోరానికి బీజం మే 16న పడింది. షాబాద్ మండలం దైవలగూడ గ్రామానికి చెందిన ఓ 17 ఏళ్ల మైనర్ బాలిక.. తనను రాజ్‌కుమార్ వేధిస్తున్నాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదు మేరకు షాబాద్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకు పంపారు. అయితే, జూన్ చివరి వారంలో బెయిల్ పై బయటకు వచ్చిన రాజ్‌కుమార్‌కు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చినప్పటికీ, బాలిక కుటుంబంపై పగ పెంచుకున్నాడు. నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై తీవ్ర విమర్శలు రావడంతో అప్పటి షాబాద్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)ను ఉన్నతాధికారులు సస్పెండ్ కూడా చేశారు.

**జులై 10: ఒకే రాత్రి ఆరుగురి నరమేధం:**
కక్షతో రగిలిపోయిన రాజ్‌కుమార్ జులై 10 రాత్రి పక్కా ప్లాన్ ప్రకారం ఊచకోతకు దిగాడు. మొదట ఫిర్యాదు చేసిన బాలిక ఇంటికి వెళ్లి ఆమె అమ్మమ్మ రుక్కమ్మ (65), తల్లి లక్ష్మి (45)లను దారుణంగా నరికి చంపాడు. ఆ తర్వాత సదరు మైనర్ బాలికను అపహరించి నాగరకుంట చెరువు సమీపంలో హత్య చేశాడు. అంతటితో ఆగకుండా తన సొంత ఇంటికి వెళ్లి భార్య సరిత (30), ఐదేళ్లు, రెండేళ్ల వయసున్న తన ఇద్దరు కన్నకొడుకులను కూడా హతమార్చాడు. ఇలా మూడు వేర్వేరు ప్రాంతాల్లో కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే ఆరుగురిని చంపేసి అక్కడి నుండి పరారయ్యాడు.

**తండ్రికి ఫోన్.. పోలీసుల వేట.. క్లైమాక్స్:**
హత్యలు చేసిన వెంటనే రాజ్‌కుమార్ తన తండ్రికి ఫోన్ చేసి, తాను ఆరుగురిని చంపేశానని, ఇక తానూ బతకదలచుకోలేదని చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. ఈ ఘోరకలిపై గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు రంగంలోకి దిగారు. సీసీటీవీ ఫుటేజ్, టెక్నికల్ డేటా ఆధారంగా భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో కొత్తూరు సమీపంలో రాజ్‌కుమార్ వాహనం లభ్యమవ్వగా, ఆ ప్రాంతంలోని అడవులు, రైల్వే ట్రాక్‌ల వద్ద వెతికారు. కాగా, హత్యలు చేయడానికి ఒకరోజు ముందు నిందితుడు రికార్డ్ చేసిన సెల్ఫీ వీడియోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో తాను మోసపోయానని, బతికే ఓపిక లేదని అతడు పేర్కొన్నాడు. చివరకు కొత్తూరు శివార్లలో రాజ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. శవం పక్కన పురుగుల మందు సీసా దొరకడంతో అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితుడి మరణంతో ఈ కేసు ముగిసినప్పటికీ, పోలీసులు అప్రమత్తంగా ఉండి ఉంటే ఈ ఆరు ప్రాణాలు దక్కేవనే ఆవేదన స్థానికుల్లో వ్యక్తమవుతోంది.



# బి.సిల ఛలో ఎల్.బి.నగర్ విజయవంతం

## బీ.సి.ల పై అహంకారపు మాటలకి నిరసనగా ధర్నా

**ఎల్.బి.నగర్, జూలై 14,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
అగ్రకుల దురహంకారి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు జక్కని శివచరణ్ రెడ్డి అతీని తండ్రి ప్రభాకర్ రెడ్డి బీసీ బిడ్డ యాదాద్రి బోర్టు ట్రస్ట్ సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, గౌడ జాతి మీద సభ్యత లేకుండా మాట్లాడి బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా దూశించిన వ్యక్తిని శాంతి యుత నిరసన కార్యక్రమం ఉదయం 10 గంటలకు ఎల్.బి.నగర్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుల మీద వెంటనే చర్య తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నుండి వెంటనే బహిష్కరించి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతు తట్టెడు మంది మనముంటే పిడికెడు మంది వాళ్ళు ఉన్నారు. రెడ్లు రాజ్యమేలుతుంటే మన బీసీలను చూసుకుంటా ఉందామా రానున్న రోజుల్లో బీసీ రాజ్యాధికార దిశగా ప్రయాణం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, బీ. సి. నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# పాడె మోసేందుకు 'ఆ నలుగురు' లేని సమాజం మనది !


**ఒకప్పుడు ఒక ఇంట్లో ఎవరైనా చనిపోతే అది ఆ ఒక్క కుటుంబ దుఃఖం కాదు.. ఆ ప్రాంతమంతా కన్నీరు పెట్టుకునేది**

**ఇంటి ముందు పాడె సిద్ధమవుతుంటే భుజం ఇచ్చేందుకు ఎన్నో చేతులు ముందుకు వచ్చేవి.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14 :** ఒకప్పుడు ఒక ఇంట్లో ఎవరైనా చనిపోతే అది ఆ ఒక్క కుటుంబ దుఃఖం కాదు.. ఆ ప్రాంతమంతా కన్నీరు పెట్టుకునేది. ఇంటి ముందు పాడె సిద్ధమవుతుంటే భుజం ఇచ్చేందుకు ఎన్నో చేతులు ముందుకు వచ్చేవి. 'చావుకు నలుగురు' అనేది మాట కాదు.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపించేది. చివరి యాత్రలో ముందుకు నడిచే అడుగులు.. కన్నీటి మధ్యన ఆ కుటుంబం ఒంటరిగా లేదన్న ఓదార్పు నిచ్చేవి. కానీ ప్రస్తుత కాలంలో ఆఖరి మజిలీలో మానవీయత లేని దృశ్యాలు కనిపిస్తున్నాయి. సాంకేతికత పెరిగింది.. సంబంధాలు తగ్గాయి. ఫోన్‌లో సంతాపం చెప్పే రోజులొచ్చాయి. శ్మశానానికి వెళ్లే సమయం లేదనే కారణాలు పెరిగాయి. కానీ మృతుడి కుటుంబానికి ఆ నలుగురు ఇచ్చే ఓదార్పు.. ఆ చివరి నడకలో కనిపించే మనుష్యత్వం.. ఎలాంటి మాటలకూ అందని ధైర్యం.

**పాడె మోసే వారే కరువు**

నేటి సమాజంలో కాలం చెల్లిన వారి పాడె మోసే నలుగురు కూడా దొరకని పరిస్థితులు కొన్ని చోట్ల కనిపించడం మానవ సంబంధాల బలహీనతకు అద్దం పడుతుంది. ఒకప్పుడు పాడె భుజాన వేసుకోవడం అంటే ఆ మనిషి పట్ల మనం చూపించే చివరి బాధ్యత అన్న భావన ఉండేది. ఎండైనా, వానైనా, బురదైనా కిలో మీటర్ల దూరం మృతుడి చివరి ప్రయాణంలో ముందు ఉండేవారు. దాన్ని



బాధ్యతగా మాత్రమే కాకుండా చనిపోయిన వారు బతికిన జీవితానికి ఇచ్చే గౌరవంగా భావించేవారు. కానీ నేటి సమాజంలో కొన్నిచోట్ల కనిపిస్తున్న దృశ్యాలు మనస్సును కలిచివేస్తున్నాయి. మృతదేహాలను మోసేందుకు భుజాలు లేక వాహనంపై తీసుకెళ్లాల్సి రావడం బాధాకరంగా కనిపిస్తోంది.

**ఆఖరి దారిలో ఒంటరి అడుగులు**

ఇక మనిషి చివరి ప్రయాణంలో కూడా నడిచే అడుగులు తగ్గిపోతున్నాయి. ఒకప్పుడు మృతదేహం ముందు చివరి గౌరవంగా డప్పులు కొట్టేవారు నడిచేవారు. శవంపై పూలు జల్లుతూ బంధుత్వాన్ని గుర్తుచేసే ఆచారాలు పాటించేవారు. కానీ ఇప్పుడు వైకుంఠ రథాలలో మృతుల కుటుంబ సభ్యులు, సొంత వాహనాల్లో వారి బంధువులు శ్మశాన వాటికకు వెళ్తున్నారు. ముఖ్యంగా తల కొరివి పెట్టే వారితో సహా డప్పులు కొట్టేవారు సైతం వైకుంఠ రథంలోనే వెళ్లే దుర్భరమైన దృశ్యాలను చూసే పరిస్థితులు నెలకొంటున్నాయి. వాహనంలో కూర్చున్న వాళ్ళలో ఎంత బాధ ఉన్నా మనిషి మనిషికి ఇంత దూరమైపోతున్నాడా అన్న ప్రశ్న ముంచెత్తుతోంది.

**మసకబారుతున్న మానవ సంబంధాలు:**

జీవితమంతా మనుషుల మధ్య గడిపిన వ్యక్తి.. చివరి ప్రయాణంలో మాత్రం కొద్దిమందితోనే సాగిపోవడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. వలసలు, ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం, చిన్న కుటుంబాల జీవనం, పనుల ఒత్తిడి, మారుతున్న జీవనశైలి ఇవన్నీ కారణాలే కావచ్చు. కానీ కారణాలు ఎన్ని ఉన్నా.. బాధలో ఉన్న కుటుంబానికి భుజం ఇవ్వడం, మృతుడి చివరి యాత్రలో నడవడం అనే మానవీయత తగ్గిపోవడం మాత్రం సమాజం ఆలోచించాల్సిన అంశమే.ఒకప్పుడు ఊరిలో ఎవరు చనిపోయినా 'ఎవరి ఇంటివాడు?' అని కాదు.. 'మన ఊరివాడు' అనే భావన ఉండేది. ఇప్పుడు 'మన పని', 'మన సమయం', 'మన ప్రయాణం' అనే పరిమితుల్లో బంధాలు కూడా ఇరుక్కుపోయి మానవ సంబంధాలు మసకబారుతున్నాయా అన్న ఆవేదన కలుగుతోంది. బతికున్నప్పుడు పలకరించలేకపోయినా.. కనీసం చివరి చూపుకు వెళ్లడం, చివరి యాత్రలో కొన్ని అడుగులు నడవడం, బాధలో ఉన్న కుటుంబానికి భరోసా ఇవ్వడం.. ఇవి పెద్ద సహాయాలు కాకపోయినా మనిషిగా గొప్ప మానవీయత. చివరికి మనిషి సంపాదించేది డబ్బు కాదు.. అతని వెనకాల నడిచే మనుషులే. ఒకప్పుడు ఆ నలుగురు ఉండేవారు. ఇప్పుడు ఆ నలుగురే దూరమవుతుంటే.. అది కేవలం ఒక అంతిమయాత్రలో మార్పు కాదు.. మన సమాజంలో జరుగుతున్న నిశ్శబ్ద మార్పు. 'చావుకు నలుగురు' అనేది సామెత మాత్రమే కాదు.. మనిషి జీవితానికి సమాజం ఇచ్చే చివరి గౌరవం. ఆ నలుగురు దూరమవుతుంటే.. పాడెమోసే భుజాలు కరువవుతుంటే.. మృతదేహం ముందు నడిచే అడుగులు కూడా వాహనాల్లోనే మిగిలిపోతుంటే.. మన బంధాలు, మన మానవత్వం ఏ దిశగా వెళు తున్నాయో ఒక్కసారి ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

# ప్రేమ పేరుతో మోసం.. ప్రియుడి ఇంటి ఎదుట బాధితురాలు బైఠాయింపు....

**న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటూ బాధితురాలు ఆవేదన...**



**హైదరాబాద్ పల్స్ జూలై 14, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** మరిపెడ మండలంలోని దారవత్ తండాలో ప్రేమ వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. డోర్నకల్ మండలం పాత దుబ్బతండాకు చెందిన జయమ్మ అనే యువతి, దారవత్ తండాకు చెందిన భరత్ ఇంటి ఎదుట మంగళవారం బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టింది. దీంతో తండాలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. బాధితురాలు జయమ్మ తెలిపిన వివరాల ప్రకారం, రెండు సంవత్సరాల క్రితం ఖమ్మం నగరంలో ట్యూషన్‌కు వెళ్లే సమయంలో భరత్‌తో పరిచయం ఏర్పడిందని, ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని తెలిపింది. అనంతరం తనను తప్పకుండా వివాహం చేసుకుంటానని పలుమార్లు హామీ ఇచ్చి నమ్మకం కల్పించాడని, ఆ నమ్మకంతో తనతో సన్నిహితంగా ఉంటూ శారీరకంగా వాడుకున్నాడని ఆరోపించింది. ఇన్నాళ్లు పెళ్లి పేరుతో కాలయాపన చేసిన భరత్, ఇటీవల వివాహం విషయాన్ని ప్రస్తావించగా తనతో ఎలాంటి సంబంధం లేదని, తనను గుర్తు పట్టనట్లుగా మాట్లాడుతున్నాడని జయమ్మ కన్నీటి పర్యంతమైంది. ప్రేమ పేరుతో తన జీవితాన్ని నాశనం చేసి ఇప్పుడు బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తనకు జరిగిన అన్యాయంపై ఇప్పటికే పలుమార్లు భరత్ కుటుంబ సభ్యులను సంప్రదించినా స్పందన రాలేదని, చివరికి న్యాయం కోసం ఆయన ఇంటి ఎదుటే నిరసనకు దిగాల్సి వచ్చిందని తెలిపింది.. తనకు న్యాయం జరిగే వరకు అక్కడి నుంచి వెళ్లబోనని, తన జీవితానికి బాధ్యుడు భరత్ మాత్రమేనని పేర్కొంటూ, తన సమస్యను అధికారులు సానుకూలంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేసింది.

# ఇల్లు లేని పేదోడి గుండె మండుతోంది..
# అధికారులు, పాలకులు వెంటనే కళ్ళు తెరవాలి.!

**పేదవాడి సొంతింటి కలపై అక్రమార్కుల నీడ..**

**తక్షణమే విచారణ జరిపించాలి...**

**సిరిసన్నగూడెంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సమస్యలపై వెంటనే స్పందించాలి...**

**పాలకుర్తి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన టీఆర్పీ జనగామ జిల్లా నాయకులు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 14, తెలంగాణ బ్యూరో :** పాలకుర్తి మండల పరిధిలోని సిరిసన్నగూడెం గ్రామంలో పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లలోకి జరిగిన అనధికారిక ప్రవేశాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని టీఆర్పీ పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు పార్టీ జనగామ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు ఎమ్మార్వో కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ ఇళ్లు పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా, లబ్ధిదారులకు కేటాయించడంలో స్థానిక అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. అర్హులను ఎంపిక చేసి ఇళ్లను అప్పగించడంలో అధికారులు కాలయాపన చేయడం వల్లే ఈరోజు ఇలాంటి పరిస్థితులు తలెత్తాయని ధ్వజమెత్తారు. అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు



వ్యవహరించడం, వారి ఉదాసీనత వల్లే విసిగిపోయిన కొందరు గ్రామస్థులు మార్చి 25న అనధికారికంగా ఇళ్లలోకి ప్రవేశించాల్సి వచ్చిందని తెలిపారు. ఇదంతా అధికారుల కళ్ల ముందే జరుగుతున్నా, వారు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ జాప్యం మరియు నిర్లక్ష్యం వల్ల నిజమైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, గ్రామంలో శాంతిభద్రతల సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సొంత



ఇల్లు లేక అద్దెలు కట్టలేక పేదలు అల్లాడుతుంటే, నిర్మించిన ఇళ్లను పంపిణీ చేయకుండా తాత్సార్యం చేయడం అధికారుల బాధ్యతారాహిత్యమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్థానిక ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కూడా తక్షణమే స్పందించాలని కోరారు. ఇకనైనా అధికారులు, తక్షణమే పారదర్శకమైన సర్వే నిర్వహించి, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిజమైన అర్హులైన వారికే ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి నర్సింగారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దండు రాణి, జిల్లా నాయకులు అంజిత్ పాషా, పట్టణ అధ్యక్షులు పాషా, గ్రామ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు గెలుపు బాట పట్టిన టీమిండియా.. తొలి వన్డేలో ఇంగ్లండ్‌పై ఘన విజయం!



ఇటీవల ఐర్లాండ్‌తో టీ20ల్లో ఓటమి, ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో 0-4 తేడాతో వైట్‌వాష్ ఎదుర్కొని తీవ్ర విమర్శలు మూటగట్టుకున్న టీమిండియా ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది. ఇంగ్లండ్‌తో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌లు అద్భుత ప్రదర్శనతో జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. 259 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (80 రిటైర్డ్ హర్ట్) అద్భుత అర్ధశతకంతో శు భారంభం అందించాడు. అయితే, రోహిత్ శర్మ (11), విరాట్ కోహ్లీ (5) స్వల్ప స్కోర్లకే వెనుదిరగడంతో జట్టుపై ఒత్తిడి పెరిగింది. శ్రేయస్ అయ్యర్ (35)తో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. కానీ కీలక సమయంలో గిల్ గాయంతో మైదానం వీడటం, ఆ తర్వాత అయ్యర్, కేఎల్ రాహుల్ (1) వెంటవెంటనే ఔటవడంతో భారత్ 160 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట దశలో అద్భుతంగా ఆడిన ఆల్‌రౌండర్లు వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్), అక్షర్ పటేల్ (57 నాటౌట్) అజేయమైన ఐదో వికెట్‌కు 102 పరుగులు జోడించి మరో 28 బంతులు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చారు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ 47.5 ఓవర్లలో 258 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్ల ధాటికి ఒక దశలో 80 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను జో రూట్ (76 నాటౌట్), లియామ్ డాసన్ (68) హాఫ్ సెంచరీలతో ఆదుకున్నారు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 4 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇక ఇరుజట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ లో జులై 16న జరగనుంది.

# ఎవరెస్ట్‌పై సముద్ర జీవులు.. హిమాలయాల పుట్టుకకు అద్భుత సాక్ష్యం!

అత్యంత ఎత్తైన పర్వత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కానీ, ఆ శిఖరం ఒకప్పుడు సముద్ర గర్భంలో ఉండేదంటే నమ్మగలరా? ఇది అక్షరాలా నిజం. దీనికి తిరుగులేని సాక్ష్యాలు ఎవరెస్ట్ శిఖరాగ్రం వద్దే లభించాయి. ఎవరెస్ట్‌పై ఉన్న సున్నపురాయి పొరల్లో కోట్ల సంవత్సరాల క్రితం జీవించిన సముద్ర జీవుల శిలాజాలు ఉండటమే ఇందుకు నిదర్శనం. భూగర్భ శాస్త్రవేత్తల అధ్యయనాల ప్రకారం, ఎవరెస్ట్ శిఖరాగ్రంలోని సున్నపురాయిలో 45 కోట్ల సంవత్సరాల క్రితం నాటి సముద్ర జీవుల శిలాజాలు భద్రంగా ఉన్నాయి. ట్రైలోబైట్లు, క్రినాయిడ్లు (సముద్ర లిల్లీలు), ఆస్ట్రాకాడ్‌ల వంటి పురాతన జీవుల అవశేషాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. 8,848 మీటర్ల ఎత్తున్న శిఖరానికి కేవలం ఆరు మీటర్ల దిగువన కూడా ఈ శిలాజాలు కనిపించడం విశేషం. ఇది భూమి యొక్క భౌగోళిక చరిత్రలోని ఓ అద్భుతమైన ఘట్టాన్ని మన కళ్ల ముందు ఉంచుతోంది. కోట్లాది సంవత్సరాల క్రితం, ప్రస్తుతం హిమాలయాలు ఉన్న ప్రాంతం 'టెథిస్' అనే మహాసముద్రంలో భాగంగా ఉండేది. ఆ సముద్ర గర్భంలో అవక్షేపాలు, సముద్ర జీవుల అవశేషాలు పేరుకుపోయి కాలక్రమేణా సున్నపురాయి పొరలుగా ఏర్పడ్డాయి. సుమారు 5 కోట్ల సంవత్సరాల క్రితం, భారత, యురేషియా టెక్టోనిక్ ఫలకాలు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ తీవ్రమైన ఘర్షణ ఫలితంగా సముద్ర గర్భంలోని శిలా పొరలు నెమ్మదిగా పైకి నెట్టబడ్డాయి. అలా కొన్ని కోట్ల సంవత్సరాల ప్రక్రియలో హిమాలయ పర్వతాలు, వాటిలో ఎత్తైన ఎవరెస్ట్ శిఖరం ఆవిర్భవించాయి. అయితే ఇది కొత్తగా వెలుగులోకి వచ్చిన విషయం కాదు.



దశాబ్దాలుగా భూగర్భ శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనల్లో ఈ వాస్తవాలు ఎప్పుడో రుజువయ్యాయి. ఎవరెస్ట్ శిఖరం అగ్నిపర్వత శిలలతో కాకుండా, సముద్ర గర్భంలోని అవక్షేప శిలలతో ఏర్పడిందని అనేక అధ్యయనాలు నిర్ధారించాయి. భూమిపై అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఒకప్పుడు సముద్రం ఉండేదనడానికి ఈ శిలాజాలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. టెక్టోనిక్ శక్తులు భూ స్వరూపాన్ని ఎంతగా మార్చగలవో చెప్పడానికి ఎవరెస్ట్ శిఖరం ఒక అద్భుతమైన ఉదాహరణ

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.